VISION BHARATH REPORTER
విభారే
VIBHARE TELUGU DAILY
విలేఖరులు కావలెను
గత ఐదు సంవత్సరాల నుండి నిరంతరాయంగా వెలువడుతున్న
'విభారే' తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ లోని అన్ని జిల్లా కేంద్రాలో
బ్యూరోలు మరియు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.
కర్నూలు జిల్లాలోని అన్ని నియోజకవర్గ మరియు
మండలాల వారీగా విలేఖరులు కావలెను
ఆవుల విజయభాస్కర్ రెడ్డి
ఎడిటర్ అండ్ పబ్లిషర్,
8143193697, 9440232308

www.vibharenews.com

# విభారే

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY

ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం
స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము
ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
ఆవుల విజయభాస్కర రెడ్డి
ఆళ్లగడ్డ
9440232308,9494498787

PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి శుక్రవారం 14-04-2023 సంపుటి : 04 సంచిక : 198 పేజీలు : 4 వెల : రూ 3-00

## టీడీపీ హయాంలో టిడ్కో ఇళ్ల నిర్మాణాలను విస్మరించారు: సీఎం జగన్



అమరావతి: గృహ నిర్మాణ శాఖపై తాడేపల్లిలోని తన క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురువారం సమీక్ష చేపట్టారు.మంత్రి జోగి రమేష్, సీఎస్ జవహర్‌రెడ్డి, ఉన్నతాధికారులు హాజరయ్యారు.ముగిసిన ఆర్థిక సంవత్సరంలో హౌసింగ్‌పై పెట్టిన ఖర్చును వివరించిన అధికారులు.ఈ ఆర్థిక సంవత్సరంలో చేయనున్న ఖర్చు వివరాలను వివరించిన అధికారులు
2022-23 ఆర్థిక సంవత్సరంలో హౌసింగ్ కోసం రూ.10,203 కోట్ల రూపాయలు ఖర్చురోజుకు రూ.28 కోట్ల రూపాయల చొప్పున ఖర్చు2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.15,810 కోట్లు ఖర్చు చేయాలని లక్ష్యంరోజుకు రూ.43 కోట్ల చొప్పున ఖర్చు చేయాలని నిర్ణయంహౌసింగ్‌పై ఏపీ చేస్తున్న ఖర్చు కొన్ని చిన్న రాష్ట్రాల బడెట్ కన్నా అధికమని వివరించిన అధికారులుఇప్పటివరకూ 3,40,741 ఇళ్లు పూర్తయ్యాయన్న అధికారులుశ్లాబ్ పూర్తి చేసుకున్నవి, శ్లాబుకు సిద్ధంచేసినవి.. 4,67,551 ఇళ్లు ఉన్నాయన్న అధికారులు.ఇవి కొన్నిరోజుల్లో పూర్తవుతాయన్న అధికారులుఇళ్ల నిర్మాణం జరుగుతున్న జగనన్న కాలనీల్లో మౌలిక సదుపాయాలపై సీఎం సమీక్షకరెంటు, తాగునీరు సహా మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామన్న అధికారులుజగనన్న కాలనీల్లో డ్రైనేజీటిడ్కో ఇళ్లపైనా సీఎం సమీక్ష.. సీఎం జగన్ ఏమన్నారంటే..టిడ్కో ఇళ్ల మీద జరుగుతున్న అసత్య ప్రచారం, విష ప్రచారం అంతా ఇంత కాదువాటిని ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలితమ ప్రభుత్వ హాయంలో టిడ్కో ఇళ్ల నిర్మాణాన్ని టీడీపీ పూర్తిగా విస్మరించింది.తమ హయాంలో టీడీపీ ఒక్క లబ్ధిదారునికి కూడా ఇళ్లు ఇవ్వలేకపోయిందిమన ప్రభుత్వ హయాంలో వాటిని పూర్తి చేస్తూ... మంచి మౌలిక సదుపాయాలుతో లబ్ధిదారులకు అప్పగిస్తున్నాంటిడ్కో ఇళ్ల రూపంలో లబ్ధిదారులకు రూ.21 వేల కోట్ల విలువైన లబ్ధి చేకూర్చాంఈ వాస్తవాలను ప్రజలముందు ఉంచాలి

## ఎపిలో అభివృద్ధి లేదని ఎవరన్నారు

అప్పుల్లో నెంబర్ వన్.జగన్ ఆస్తుల్లో నెంబర్ వన్
ఆదానీకి దోచిపెట్టడంలోనూ ముందున్నాం
హరీష్ వ్యాఖ్యలపై సిపిఐ నేత రామకృష్ణ వ్యంగ్యాస్త్రాలు



అమరావతి,ఏప్రిల్13 : ఏపీ, తెలంగాణలో అభివృద్ధిపై రెండు తెలుగు రాష్ట్రాల మంత్రుల మధ్య మాటల యుద్ధం నడుస్తున్న క్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ తనదైన శైలిలో స్పందించారు. ఆంధ్రాలో అభివృద్ధి లేదన్న తెలంగాణ మంత్రి హరీష్‌రావు వ్యాఖ్యలను ఆయన తప్పుబట్టారు. అభివృద్ధి మీకు కనిపించడం లేదా అంటూ ఎద్దేవా చేశారు. ఆంధ్రప్రదేశ్ అప్పుల్లో అభివృద్ధి సాధించిన విషయం హరీష్ రావుకు తెలియడం లేదా అంటూ ఎద్దేవా చేశారు. భారతదేశంలో జగన్‌మోహన్ రెడ్డి కన్నా ఎక్కువ ఆస్తులున్న ముఖ్యమంత్రి ఎవరైనా ఉన్నారా? అని అన్నారు. ఆదానీకి ఏపీలోని పోర్టులు, విద్యుత్ ఒప్పందాలు, వేలాది ఎకరాల భూములు కట్టబెట్టి ఆదానీని అభివృద్ధి చేయటం కనపడలేదా? అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కేంద్రంలో ఏ ప్రభుత్వం ఉన్నా మెడలు వంచి ఏపీకి ప్రత్యేక హోదా, విభజన హామీలు సాధిస్తానన్న జగన్మోహన్ రెడ్డి మాట తప్పి, మడమ తిప్పటం గమనించలేదా? అని అడిగారు. ఇన్నింటిలో అభివృద్ధి కనబడుతున్నా ఏపీలో అభివృద్ధి లేదని హరీష్ రావు చెప్పటం హాస్యాస్పదమంటూ హరీష్‌రావు వ్యాఖ్యలను తప్పుబడుతూనే... వైసీపీ ప్రభుత్వంపై రామకృష్ణ చురకలంటించారు. ఎపిలో అభివృద్ధి అడుగంటిందని, అప్పులు పెరిగాయని, జగన్ ఆస్తులు అంతకుమించి పెరిగాయని అంటూ రామకృష్ణ వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

## టీడీపీకి సుప్రీంలో షాక్..

అమరావతి పేదల ఇళ్ల స్థలాల కేసులో పిటిషన్ ఉపసంహరణ



ఢిల్లీ: గుంటూరు, కృష్ణా జిల్లాల్లో పేదలకు సుప్రీం కోర్టులో ఊరట లభించింది. అమరావతిలో పేదలకు ఇళ్లస్థలాలు ఇవ్వాలన్న సీఎం జగన్ సంకల్పాన్ని అడ్డుకునే టీడీపీ యత్నానికి కోర్టులో బ్రేకు పడింది.ఈ కేసులో సుప్రీం కోర్టు సానుకూలత ప్రదర్శించింది. 'మీ 35 సెంట్ల భూమి నుంచి పేదలకు స్థలం ఇస్తున్నారా?. 75 వేల మంది పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తే మీకు వచ్చే నష్టం ఏంటి?' అంటూ పిటిషనర్‌పై సుప్రీం కోర్టు సీరియస్ అయినట్లు సమాచారం.అలాగే.. అమరావతిలో పేదలకు ఇళ్ల స్థలాల కేటాయింపుపై స్టే ఇవ్వాలన్న పిటిషన్‌ను విచారణకు నిరాకరించింది సుప్రీం. ఈ విషయంలో హైకోర్టును ఆశ్రయించాలని పిటిషనర్‌కు స్పష్టం చేసింది. దీంతో చేసేది లేక పిటిషన్‌ను ఉపసంహరించుకున్నాడు టీడీపీ సానుభూతిపరుడు శివ.అమరావతి రాజధాని ప్రాంతాల్లో వేల మంది పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్నది సీఎం వైఎస్ జగన్ సంకల్పం. ఈ ప్రయత్నాలను టీడీపీ అడ్డుకునే ప్రయత్నం చేస్తోంది. అమరావతిలో పేదలకు స్థానం లేదని కోర్టుల ద్వారా అడ్డుపడే ప్రయత్నం చేశారు. పేదలకు ఇళ్ల స్థలాల ఇవ్వాలన్న జీవో పై స్టే ఇవ్వాలని అడిగారు. మీకు ప్లాట్లు ఇస్తున్నప్పుడు దీన్ని ఎందుకు అడ్డుకుంటున్నారు అని సుప్రీం కోర్టు అడిగింది. పిటిషన్లో జోక్యం చేసుకునేందుకు నిరాకరించింది. పేదలకు సెంట్ భూమి ఇస్తే ఎందుకు కడుపు మంట. సుప్రీంకోర్టు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక, గత్యంతరం లేక పిటిషన్ విత్ డ్రా చేసుకున్నారు. సీఆర్‌డీఏ చట్టం ప్రకారం పేదలకు 5శాతం ఇళ్ల స్థలాలు ప్రభుత్వం ఇస్తుంది అని అడిషనల్ అడ్వకేట్ జనరల్ సుధాకర్ రెడ్డి తెలిపారు.చట్టం ప్రకారం పేదలకు అయిదు శాతం ఇవ్వాల్సిందే. కానీ గత ప్రభుత్వం దీన్ని విస్మరించింది. అయితే వైఎస్ జగన్ ప్రభుత్వం జీవో 45 ద్వారా పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని నిర్ణయించింది. మాస్టర్ ప్లాన్ సవరణ చేసి ఆర్-5 జోన్ ఏర్పాటు చేశారు. సీఆర్‌డీఏ చట్టం ప్రకారమే వీటిని ఇచ్చారు అని ఏపీ ప్రభుత్వ స్పెషల్ జీపీ కాసా జగన్‌మోహన్ రెడ్డి తెలిపారు.అమరావతి కేసులో మంచి నిర్ణయం జరిగింది. పేదలకు ఇళ్ల ఇవ్వకుండా చేసిన ప్రయత్నాలు నెరవేరలేదు. వైఎస్ జగన్ పేదల కోసం తీసుకున్న నిర్ణయాలు సఫలపవుతయి అని అడ్వకేట్ జానకీ రామయ్య పేర్కొన్నారు.

## చంద్రబాబూ.. ఆ మోసాన్ని గుర్తు తెచ్చుకో: దేవినేని అవినాష్

విజయవాడ: రాణిగారితోటలో నిన్నటి చంద్రబాబు సభ అట్టర్ ఫ్లాప్ అయ్యిందని, 40 ఇయర్స్ ఇండస్ట్రీ నేతకు 200 మంది కార్యకర్తలు కూడా రాలేదని విజయవాడ తూర్పు నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఇన్‌ఛార్జ్ దేవినేని అవినాష్ ఎద్దేవా చేశారు.గురువారం



ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, గద్దె రామ్మోహన్, చంద్రబాబు అందరూ కట్టకట్టుకుని కృష్ణా నదిలో దూకాలంటూ ఆయన వ్యంగ్యాస్త్రాలు సంధించారు."గత ఐదేళ్లలో కృష్ణలంక, రాణీగారి తోట ప్రజలను చంద్రబాబు మోసం చేశారు. నిన్నటి సభ చూసైనా చంద్రబాబు ఈ ప్రాంతానికి చేసిన మోసాన్ని గుర్తు తెచ్చుకోవాలి. తూర్పు నియోజకవర్గ ప్రజలకు చంద్రబాబు క్షమాపణ చెప్పాలి. సీఎం జగన్ ప్రభుత్వంలోనే రాణిగారితోట ప్రాంతం అభివృద్ధి చెందింది. ఇంటింటికీ కుళాయిలు అందించాం. చంద్రబాబు మీటింగ్ పెట్టుకున్న సభకు ఎదురుగా ఉన్న కమ్యూనిటీ హాల్ మేం నిర్మించిందే. రిటైనింగ్ వాల్ నిర్మించింది కూడా సీఎం జగన్ ప్రభుత్వమే" అని దేవినేని అవినాష్ అన్నారు.

## తరుణ్ చుగ్ సమక్షంలో బీజేపీలో చేరిన ఏలేటి మహేశ్వర్‌రెడ్డి

హైదరాబాద్: కాంగ్రెస్‌కు రాజీనామా చేసిన ఏలేటి మహేశ్వర్ రెడ్డి అధికారికంగా బీజేపీలో చేరిపోయారు. బీజేపీ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జి తరుణ్ చుగ్ మహేశ్వర్‌రెడ్డికి కండువా కప్పి బీజేపీలోకి ఆహ్వానించారు.అంతకు ముందు బీజేపీ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జి తరుణ్ చుగ్ మహేశ్వర్‌రెడ్డికి శాలువా కప్పి బీజేపీలోకి ఆహ్వానించారు.బండి సంజయ్, ఈటల రాజేందర్, సంగప్ప తదితరులు మహేశ్వర్‌రెడ్డిని వెంట పెట్టుకుని మహేశ్వర్‌ను తరుణ్ చుగ్‌కు కలిపించారు. కాంగ్రెస్ రాజీనామా ప్రకటించిన గంటల



వ్యవధిలోనే ఈ పరిణామం చోటు చేసుకోవడం గమనార్హం మంచిర్యాలలో కాంగ్రెస్ సభకు ఏర్పాట్లు పూర్తి చేసుకుంది. ఇంతలోనే మహేశ్వర్‌రెడ్డి తన రాజీనామాను ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గేకు పంపడం గమనార్హం. టీపీసీసీ ఛీఫ్ రేవంత్‌రెడ్డితో పొసగకపోవడం, నోటీసుల నేపథ్యంలో నొచ్చుకుని ఆయన రాజీనామా చేసిన సంగతి తెలిసిందే.
నా విషయంలోనే ఇలా చేశారు: ఏలేటి మహేశ్వర్ రెడ్డి
బీజేపీలో చేరాక మహేశ్వర్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. పార్లమెంట్ సమావేశాల్లో బీఆర్ఎస్ కాంగ్రెస్ కలిసి పనిచేస్తున్నాయి. పొత్తులపై నేతలు తలో మాట మాట్లాడుతున్నారు. తెలంగాణాలో కాంగ్రెస్ పరిస్థితి దయనీయంగా ఉంది. కొంతమంది కోవర్టులున్నారని కాంగ్రెస్ నేతలే ఆరోపణలు చేస్తున్నారు. ఎవరు ఎవరికోసం పనిచేస్తున్నారో తెల్వడం లేదు. నా మీద సోషల్ మీడియాలో నిందలు మోపారు.
గంటలోపల బదులు ఇవ్వమని నోటీసులు ఇవ్వడం దారుణం. నా ఒక్కడి విషయంలోనే అలా జరిగింది. నాకు కాంగ్రెస్ లో నిత్యం అనుమానాలు, అవమానాలే ఎదురైయ్యాయి. నరేంద్ర మోడీ నాయకత్వంలోనే తెలంగాణ ప్రజలకు విముక్తి వస్తుందనే నమ్మకం ఉంది. తెలంగాణలో బీజేపీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తా. కాంగ్రెస్‌తో నాకు ఇబ్బంది లేదు. ఎప్పుడూ పార్టీ లైన్‌లోనే పని చేశా. కానీ, ఇటీవల పార్టీలోకి వచ్చిన ఓ వ్యక్తి సీనియర్లను ఇబ్బందులకు గురిచేస్తూ పార్టీని వీడేలా పనిచేస్తున్నారు అని మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. మహేశ్వర్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని ఇన్ని రోజులు పని చేశారు. కాంగ్రెస్‌కు రాజీనామా చేసి బిజెపిలో చేరారు. బిజెపికి ప్రజలు అవకాశం ఇవ్వాలని చూస్తున్నారు. అందరం కలిసి కట్టుగా నియంత పాలన అంతం చేసేందుకు కృషి చేస్తాం అని బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు బండి సంజయ్ పేర్కొన్నారు కాంగ్రెస్‌కి చెందిన పెద్ద నేత మహేశ్వర్‌రెడ్డి బీజేపీలో చేరారు. జేపీ నడ్డా, రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ సమక్షంలో చేరిపోయారు. ఆయన చేరికను స్వాగతిస్తున్నా. మహేశ్వర్ రెడ్డి చేరికతో బీజేపీ మరింత బలోపేతం అవుతుంది అని తెలంగాణ బీజేపీ వ్యవహారాల ఇంఛార్జి తరుణ్ ఛుగ్ చెప్పారు.

## విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణపై కేంద్రమంత్రి కీలక వ్యాఖ్యలు

విశాఖపట్నం: వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌పై కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి ఫగ్గన్‌సింగ్ కులస్తే కీలక వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికిప్పుడు స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటుపరం చేయాలని భావించడం లేదన్నారు.నగరంలోని పోర్టు కళావాణి స్టేడియంలో నిర్వహించిన రోజ్‌గార్ మేళాలో కేంద్రమంత్రి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఫగ్గన్‌సింగ్ కులస్తే మాట్లాడుతూ.. ''ఇప్పటికిప్పుడు విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటుపరం చేయాలని అనుకోవడం లేదు. దీనిపై ప్రస్తుతానికి ముందుకెళ్లడం లేదు. దానికంటే ముందు రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ (ఆర్ఐఎన్ఎల్)ను బలోపేతం చేసే పనిలో ఉన్నాం. స్టీల్ ప్లాంట్‌లో కొన్ని కొత్త విభాగాలు ప్రారంభిస్తున్నాం. ముడిసరకు పెంపొందించే ప్రక్రియపై దృష్టి పెట్టాం. పూర్తిస్థాయి సామర్థ్యం మేరకు ప్లాంట్ పనిచేసే ప్రక్రియ జరుగుతోంది. దీనిపై ఆర్ఐఎన్ఎల్ యాజమాన్యం, కార్మిక సంఘాలతో చర్చిస్తాం. ఆర్ఐఎన్ఎల్ అధికారులతో భేటీ అవుతున్నాం. తెలంగాణ ప్రభుత్వం బిడ్డింగ్‌లో పాల్గొనడం ఓ ఎత్తుగడ మాత్రమే" అని ఆయన వ్యాఖ్యానించారు.విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ నిర్ణయంపై గతకొంతకాలంగా ఆందోళనలు జరుగుతున్నాయి. ప్రైవేటీకరణను భాజపా మినహా దాదాపు అన్ని రాజకీయ పార్టీలు వ్యతిరేకిస్తున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్రమంత్రి చేసిన వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి.




## చంద్రబాబును మించిన సైకో ఎవరున్నారు?: పేర్ని నాని

అమరావతి: నమ్మకానికి సీఎం జగన్ బ్రాండ్ అంబాసిడర్ అయితే.. వెన్నుపోటుకు నిలువెత్తు నిదర్శనం చంద్రబాబు అని మాజీ మంత్రి పేర్ని నాని దుయ్యబట్టారు.గురువారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, 2014లో చంద్రబాబు ఇచ్చిన ఒక్కహామీని కూడా నెరవేర్చలేదని మండిపడ్డారు."ఔటర్ రింగ్‌రోడ్డు, సాఫ్ట్‌వేర్ కంపెనీ అన్నావ్.. తెచ్చావా?. బందరును హైదరాబాద్ మించిన సిటీ చేస్తానన్నావ్ చేశావా?. బందరులో పర్యటించే అర్హత చంద్రబాబుకు లేదు" అని పేర్ని నాని మండిపడ్డారు. త్వరలో సీఎం జగన్ బందరు పోర్టు పనులు ప్రారంభిస్తారని, శరవేగంగా బందరు పోర్టు నిర్మాణం పూర్తి చేస్తామని ఆయన అన్నారు."చంద్రబాబు లాంటి పచ్చి రాజకీయ మోసగాడు ఎవరూ లేరు. నీరు-చెట్టు పథకంలో చంద్రబాబు రూ.2వేల కోట్లు కొట్టేశారు. జన్మభూమి కమిటీల పేరుతో పచ్చచొక్కాలకు దోచిపెట్టారు. చంద్రబాబు మళ్లీ తన పాలన తెస్తానని ప్రజలకు చెప్పగలరా?. జన్మభూమి కమిటీలను మళ్లీ ప్రవేశపెట్టగలరా?. తాను చేసిన ఒక్క మంచిపనైనా చెప్పగలరా?. రాష్ట్ర ప్రభుత్వ అప్పులపై అవాస్తవ ప్రచారం చేస్తున్నారు. చంద్రబాబును మించిన సైకో ఎవరున్నారు?. పిల్లనిచ్చిన మామకు చంద్రబాబు వెన్నుపోటు పొడిచారు.. బామ్మర్దిలను తడిగుడ్డలతో గొంతకోసిన వాడు సైకో కాదా?" అంటూ పేర్ని నాని నిప్పులు చెరిగారు.



# సంపాదకీయం

శుక్రవారం 14-04-2023

## ఎండెమిక్ దశకు పాండమిక్

కరోనా లాంటి ఏదైనా వ్యాధులు తక్కువ సమయంలో ఎక్కువ నమోదు కావడం, మరణాలు సంభవిస్తే పాండమిక్ లేదా మహమ్మారి అని ప్రకటిస్తారు. కొంతకాలానికి వ్యాప్తి తగ్గుతుంది. ఈ సమయంలో కేవలం కొన్ని ప్రాంతాలకు కరోనా వ్యాప్తి పరిమితం కావడం, కేసులు నమోదైనా ప్రాణ నష్టం సైతం అతి తక్కువగా ఉండే ఈ స్థితిని ఎండెమిక్ స్టేజీ అంటారు. డెంగీ, మలేరియా, చికెన్‌గున్యా, లాంటి వ్యాధులు త్వరగా వ్యాప్తి చెంది చివరకు ఎండెమిక్ వ్యాధులుగా గుర్తించారు.దేశంలో గత కొన్ని రోజులుగా కరోనా వైరస్ మళ్లీ పంజా విసురుతోంది. గడిచిన 24 గంటల్లో దేశ వ్యాప్తంగా 7 వేలకు పైగా కరోనా పాజిటివ్ కేసులు నమోదు కావడంతో యాక్టివ్ కేసులు భారీగా పెరిగాయి. అయితే ఒమిక్రాన్ లాంటి వేరియంట్ల కేసులు నమోదవుతున్నప్పటికీ, కొన్ని రోజుల్లో కరోనా తగ్గుముఖం పడుతుందని వైద్య వర్గాలు వెల్లడించాయి. త్వరలోనే కొవిడ్ 19 ఎండెమిక్ దశకు చేరుకుంటుందని వైద్య నిపుణులు బుధవారం తెలిపారు. కొన్ని ప్రాంతాల్లోనే కరోనా వ్యాప్తి ఉంటుందన్నారు.మరో 10 నుంచి 12 రోజులపాటు దేశంలో కరోనా కేసులు భారీగా పెరుగుతాయని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మరో రెండు వారాల తరువాత దేశంలో పలు రాష్ట్రాల్లో కరోనా వ్యాప్తి చాలా మేరకు తగ్గుతుందని వైద్య నిపుణులు వెల్లడించడం ఊరట కలిగిస్తోంది. ఒమిక్రాన్ సబ్ వేరియంట్ ఎక్స్ బిబి.1.16 వేరియంట్ ప్రస్తుతం కరోనా వ్యాప్తికి కారణం అన్నారు. కరోనా వ్యాప్తి వేగంగా జరిగి, కేసులు భారీగా నమోదవుతున్నా ఆందోళన అవసరం లేదన్నారు. ఆసుపత్రుల్లో చేరికలు, మరణాలు చాలా తక్కువ మోతాదులో ఉన్నాయని పేర్కొన్నారు. కొత్తగా 2,14,242 మందికి పరీక్షలు నిర్వహించగా.. 7,830 మందికి వైరస్ సోకినట్లు కేంద్ర ఆరోగ్య శాఖ వెల్లడించింది. గత ఏడాది సెప్టెంబర్ 1న దేశంలో ఒకేరోజు 7,946 కోవిడ్-19 కేసులు నమోదయ్యాయి. మళ్లీ 223 రోజుల తర్వాత ఆ స్థాయిలో కేసులు నమోదవడం ఇదే తొలిసారి. రోజువారీ పాజిటివిటీ 3.65 శాతానికి చేరింది. ప్రస్తుతం దేశంలో యాక్టివ్ కేసుల సంఖ్య 40,215 కు పెరిగింది. గడచిన 24 గంటల్లో 16 మంది మరణించగా మొత్తం కొవిడ్ మృతుల సంఖ్య 5,31,016 కు పెరిగింది.ఢిల్లీ, పంజాబ్, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాలలో ఇద్దరు చొప్పున, గుజరాత్, మహారాష్ట్ర, తమిళనాడు, హర్యానా ఉత్తరప్రదేశ్‌లలో ఒక్కొక్కరు కరోనా కారణంగా మరణించారు. కేరళలో ఐదు వైరస్ సంబంధిత మరణాలు నమోదయ్యాయి. మొత్తంగా 5,31,016 మంది ప్రాణాలు కోల్పోయారు. మంగళవారం 5,676 నమోదవగా, బుధవారం 7,830 కేసులు నమోదు కావడంతో భారీ పెరుగుదల కనిపించింది. కొత్తగా నమోదైన కేసులతో దేశంలో మొత్తం కోవిడ్ కేసుల సంఖ్య 4,47,76,002కి చేరుకుంది.గత ఏడాది సెప్టెంబర్ 1న దేశంలో ఒకేరోజు 7,946 కోవిడ్-19 కేసులు నమోదయ్యాయి. మళ్లీ సుమారు 7 నెలల తర్వాత ఆ స్థాయిలో కేసులు నమోదవడం ఇదే తొలిసారి. ఎక్స్ బిబి1.16 వేరియంట్‌కు సంబంధించిన 1,774 కేసులు 22 రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాలలో గుర్తించారు. ఇండియన్ సార్స్ కోవ్ -2 జెనోమిక్స్ కన్సార్టియం డేటా ప్రకారం, వైరస్ సోకిన వారిలో 230 మందికి పైగా వేరియంట్‌కు చెందిన సబ్-వేరియంట్ ఎక్స్ బిబి 1.16.1 బారిన పడ్డారు. ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెబ్‌సైట్ ప్రకారం, ఇప్పుడు మొత్తం యాక్టివ్ కేసులు 0.09 శాతం ఉన్నాయి, అయితే జాతీయ కోవిడ్-19 రికవరీ రేటు 98.72 శాతంగా నమోదైంది. ఇప్పటి వరకూ 220.66 కోట్ల టీకా డోసులు పంపిణీ అయ్యాయి.దేశంలో కరోనా కేసులు పెరుగుతున్నా.. ప్రజలు తీవ్ర భయాందోళనకు గురికావాల్సిన అవసరం లేదని ఐసీఎంఆర్ తెలిపింది. వైరస్ వివిధ రకాలుగా మ్యుటేషన్లు చెంది బలహీనపడుతోందని పేర్కొంది. అందుకే పాజిటివ్‌గా తేలిన వారిలో స్వల్ప లక్షణాలే కన్పిస్తున్నాయని, ఆస్పత్రిలో చేరాల్సిన అవసరం కూడా రావడం లేదని వెల్లడించింది. అయితే ప్రజలు కచ్చితంగా కరోనా జాగ్రత్తలు పాటించాల్సిందేనని స్పష్టం చేసింది. బూస్టర్ డోసు తీసుకోనివారు ఎవరైనా ఉంటే వెంటనే తీసుకోవాలని సూచించారు.

# వివేకా క్యారెక్టర్ పై మరక...?

హైదరాబాద్, ఏప్రిల్ 13, వైఎస్ వివేకానందరెడ్డి హత్య జరిగి దాదాపు నాలుగేళ్లు కావస్తుంది. అయితే ఆయన హత్యకు గల కారణాలు ఇంతవరకూ బయటకు తెలియలేదు. కానీ వైఎస్ వివేకాపై మాత్రం ఒకటి కాదు రెండు కాదు అనేకమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి. అవి నిరాధారమైన ఆరోపణలు కావచ్చు. నిజమే కావచ్చు. కాని వైఎస్ వివేకా మంచి మనిషి అని ప్రజలకు తెలుసు. ప్రజాసమస్యల పట్ల ఆయనకు అవగాహన ఉంది. వైఎస్ రాజశేఖర్ రెడ్డి తన సోదరుడిపై నమ్మకం ఉంచి ఆయనకు తగిన రీతిలో ప్రాధాన్యత కల్పించారు. అయితే జగన్ పార్టీ పెట్టిన తర్వాత ఆయన కాంగ్రెస్ లోనే మంత్రి పదవి కోసం కొనసాగడం కొంత చర్చనీయాంశమైనా చివరకు వైసీపీలో చేరి జగన్ కు అండగా నిలిచారు.శాసనసమండలి సభ్యుడిగా, పార్లమెంటు సభ్యుడిగా వైఎస్ వివేకానందరెడ్డి పనిచేశారు. పులివెందులతో పాటు కడప జిల్లాలో మంచి పేరున్న రాజకీయ నేతగా ఆయనకు గుర్తింపు ఉంది. అయితే వివేకా 2019 మార్చి 15వ తేదీన హత్యకు గురయ్యారు. ఎంతగా అంటే గొడ్డలి, కత్తులతో ఆయనను దుండగులు నరికారు. అయితే హత్య జరిగిన తీరు చూస్తే రాజకీయ కోణం కన్నా వ్యక్తిగతమైన శత్రుత్వమే ఆయను అలా కసి తీరా చంపి ఉంటారన్నది ప్రతి ఒక్కరికీ తెలుసు. అది స్థలం వివాదం కావచ్చు. బెంగళూరులో ఒక భూమి సెటిల్ మెంట్ వివాదంలో ఈ హత్య జరిగినట్లు కూడా తొలుత ఆరోపణలు వినిపించాయి. సెటిల్ చేసిన తర్వాత తమకు డబ్బులు ఇవ్వలేదన్న కసితో దుండగులు పగ పట్టి హత్య చేశారని చెబుతారు కొందరు. అందులో నిజానిజాలు ఏమిటో ఇంత వరకూ తేలలేదు. కోట్ల రూపాయల సెటిల్ మెంట్ జరిగింది కాబట్టి నిందితులు అంతకసిగా పొడిచి పొడిచి చంపి ఉండవచ్చని అనుకున్నారు కూడా. కానీ రాను రాను పెద్దాయనపై అక్రమ సంబంధాలు అంటకడుతూ ప్రచారాలు జరుగుతున్నాయి. 67 ఏళ్ల వయసులో వైఎస్ వివేకా హత్యకు గురయ్యారు. ఆయన గతంలోనే ఒక ముస్లిం మహిళతో సంబంధం ఉందని, 2011లో ఆమెను వివాహం చేసుకున్నారని, షేక్ పేరు కూడా మార్చుకున్నారని, మహ్మద్ అక్బర్ గా మార్చుకున్నారని, మతం కూడా మార్చుకున్నారని స్వయానా వైఎస్ అవినాష్ రెడ్డి తెలిపారు. వారికి ఒక కుమారుడు కూడా ఉన్నారన్నారు. ఆస్తి తగాదాల కారణంగానే బాబాయి హత్య జరిగి ఉండవచ్చని అవినాష్ రెడ్డి ఆరోపించడంతో వైఎస్ వివేకా పరువును తీసేసినట్లయింది. ఇన్నాళ్లూ తాము బయటకు చెప్పలేక పోవడానికి కారణం కుటుంబం పరువు పోతుందనేనని కూడా అవినాష్ రెడ్డి చెప్పడం గమనార్హం ఇక తాజాగా మరో లైంగిక సంబంధమైన ఆరోపణ కూడా వెలుగులోకి వచ్చింది. ఈకేసులో ప్రధాన నిందితుడు సునీల్ యాదవ్ తల్లిని వివేకానందరెడ్డి లైంగిక వేధింపులకు గురిచేశాడని అందువల్లనే సునీల్ యాదవ్ చంపాడని వైఎస్ భాస్కర్ రెడ్డి న్యాయవాది కోర్టుకు తెలపడంతో మరో సంచలనానికి దారి తీసింది. అయితే వైఎస్ వివేకా హత్య కేసులో ఇలాంటి ఆరోపణలు వినిపించడం వైఎస్ కుటుంబానికి తలవంపులు తెచ్చేవే. అయితే తమనే నిందితులుగా మార్చాలన్న ప్రయత్నాలు జరుగుతుండటంతోనే ఆరోపణలు బయటపెడుతున్నామంటున్నారు. కానీ 67 ఏళ్ల వయసులో పెద్దాయనపై ఇలాంటి ఆరోపణలు చేయడం సరికాదన్న కామెంట్స్ కూడా వినపడుతున్నాయి. . చనిపోయిన వారిపై ఇంత నిర్దాక్షిణ్యంగా ఆరోపణలు చేస్తారా? ఆయన క్యారెక్టర్ దెబ్బతీసేలా వ్యవహరిస్తారా? అంటూ వైఎస్ వివేకా కుమార్తె కూడా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మొత్తం మీద వివేకా హత్య కేసులో అసలు కారణాలు ఏవన్నది సీబీఐ ఇంతవరకూ తేల్చకపోయినా ఆ కుటుంబంపై మాత్రం అక్రమ సంబంధాల ఆరోపణలు రావడం వైఎస్ అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు. ఏదైనా అది కుటుంబ వ్యవహారం కావడంతో బయటపడటం లేదు కానీ.. కసిగా హత్య చేయడానికి రాజకీయ కారణాలకంటే.. వ్యక్తి గత కారణాలే ఎక్కువన్నది మాత్రం నిజమని అంటున్నారు. మరి ఏది నిజం..? ఏది అసత్యం..? తేల్చాల్సింది ఇక సీబీఐనే.

# కన్నాకు ఏపీ టీడీపీఅధ్యక్ష పదవి ?



గుంటూరు, ఏప్రిల్ 13, భారతీయ జనతా పార్టీ నుంచి టీడీపీలో చేరిన కన్నా లక్ష్మీనారాయణకు కీలక బాధ్యతలు అప్పగించేందుకు రంగం సిద్ధమయింది. ఆయనకు సుదీర్ఘ అనుభవం ఉంది. ఎన్నికల రాజకీయాల్లో ఆయన వ్యూహాలను ఉపయోగించుకోవాలని చంద్రబాబు నిర్ణయించుకున్నారు. అందుకే ఓ కీలక పదవిని ఆయనకు అప్పగించబోతున్నారని టీడీపీ వర్గాలు చెబుతున్నాయి. కన్నా లక్ష్మీనారాయణ...ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో నే కీలక నేతగా వ్యవహరించిన ఆయన ఇటీవలే తెలుగు దేశం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వెంటనే టీడీపీ నేతలందరితో కలిసి పని చేసేందుకు అవసరమైన గ్రౌండ్ రెడీ చేసుకున్నారు. తన రాక వల్ల ఎవరికీ ఇబ్బంది ఉండదని చేతలతో చూపించారు. అందరి ఇళ్లకు వెళ్లి కలిశారు. అందర్నీ పిలిచి తన ఇంట్లో విందు కూడా ఇచ్చారు. టీడీపీ నేతలు ఎవరు పిలిచినా వెళ్లి వారి కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. గుంటూరులో రాయపాటి కుటుంబంతో ఉన్న విభేదాలను సైతం పక్కన పెట్టేశారు. ఇప్పుడు గుంటూరు జిల్లాలో కన్నా లక్ష్మీనారాయణకు టీడీపీలో వ్యతిరేకులెవరూ లేరు. ఇప్పుడు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు కన్నా లక్ష్మీనారాయణకు కొన్ని కీలక బాధ్యతలు ఇవ్వాలనుకుంటున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలోని 17 అసెంబ్లీ స్దానాలు, మూడు పార్లమెంట్ స్దానాలు గెలిపించేందుకు కన్నాకు బాధ్యతలను అప్పగించారని చెబుతున్నారు. ఇప్పుడున్న పార్టీ నేతలు సైతం కన్నాకు టచ్ లోకి వెళ్లారు. వారంతా కన్నా కు పూర్తిగా సహకరిస్తామని హామీ ఇచ్చారు. సుదర్గ కాలం నుంచి రాజకీయాల్లో ఉన్నా.. మంత్రిగా కూడా అత్యధిక కాలం పని చేశారు. రోశయ్య సీఎం పదవికి రాజీనామా చేసిన తర్వాత ముఖ్యమంత్రి రేసులో కన్నా పేరు కూడా వినిపించింది. తర్వాత రాష్ట్ర విభజన జరగడంతో రాజకయాలు మారిపోయాయి. ఆయన ఒడి దుడుకులు ఎదుర్కొన్నప్పటికి ఇప్పుడు ఫుల్ ఫామ్ లోకి వచ్చారు. టీడీపీలో ఆయన యాక్టివ్ అయ్యారు. గుంటూరు జిల్లాలో అన్ని స్థానాలను టీడీపీ గెలిచేలా ఆయన వ్యూహం సిద్ధం చేసుకుంటున్నారు. కన్నా లక్ష్మీనారాయణ సీనియర్ నేత మాత్రమే కాదు... ఎన్నికల్లో గెలుపోటముల్ని నిర్దేశిస్తాయని భావిస్తున్న కాపు సామాజికవర్గం నేత. ఆయనకు తన వర్గంలో మంచి పలుకుబడి ఉంది. అందుకే ఆయనకు రాష్ట్ర అధ్యక్షుడిగా కూడా అవకాశం ఇవ్వవొచ్చన్న ప్రచారం జరుగుతోంది. ప్రస్తుత అధ్యక్షుడు అచ్చెన్నాయుడు బాధ్యతలు చేపట్టి మూడేళ్లు అవుతోంది. దీంతో అధ్యక్షుడి మార్పు ఉంటుందని అంటున్నారు. ఒక వేళ అధ్యక్ష పదవి కాకపోయినా కన్నా రాజకీయ అనుభవాన్ని గరిష్టంగా ఉపయోగించుకోవడానికి కీలకమైన బాధ్యతలే చంద్రబాబు ఇవ్వనున్నట్లుగా చెబుతున్నారు.

# ప్రజల వద్దకే ఫస్ట్ డే.. ఫస్ట్ షో

విజయవాడ, ఏప్రిల్ 13, ప్రజల వద్దకు పాలన అనే కాన్సెప్ట మనకు ఇంతకుముందే తెలుసు. గతంలో.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అమలుచేశారు. ఇప్పుడు అలాంటి విధానమే సినిమాల విషయంలో అందుబాటులోకి రాబోతోంది.దీన్నే.. ప్రజల వద్దకు సినిమా.. అని కూడా చెప్పుకోవచ్చు. ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈ సరికొత్త విధానాన్ని అమలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. దీనివల్ల కొత్త సినిమాలను విడుదలైన మొదటి రోజే మొదటి షోనే ఇంట్లో కూర్చొని సకుటుంబ సపరివార సమేతంగా చూసే వీలు కలగనుంది. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ఏపీ ఫైబర్‌నెట్ చైర్మన్ గౌతమ్ రెడ్డి వెల్లడించారు. మారుమూల గ్రామాలకు కూడా ఫైబర్‌నెట్ ద్వారా ఈ సౌకర్యాన్ని తీసుకురానున్నామని చెప్పారు. ఫైబర్‌నెట్ సేవలను తక్కువ ధరకే అందిస్తున్నామని పేర్కొన్నారు.సినిమాలను బట్టి నిర్మాతలకు, ఫైబర్‌నెట్‌కి మధ్య ఒప్పందం కుదురుతుందని తెలిపారు. దీనివల్ల పైరసీకి అవకాశం ఉండదని గౌతమ్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఈ అంశంపై ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పోసాని కృష్ణమురళి కూడా స్పందించారు.గతానికి భిన్నంగా భవిష్యత్తులో.. రిలీజ్ రోజే సినిమాలను పల్లెటూళ్లల్లో చూడబోతున్నామనే అంశం తనకు బాగా నచ్చిందని అన్నారు. పెద్ద హీరోల సినిమాలు సైతం ఫైబర్‌నెట్‌లో విడుదలైతే అభిమానులకు, ప్రేక్షకులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు.అయితే.. ఈ నిర్ణయం సినిమా పరిశ్రమకు లాభమా నష్టమా అనేది కూడా చూడాలని పోసాని సూచించారు. ప్రజల వద్దకే సినిమాను చేర్చటం వల్ల ఇండస్ట్రీకి లాభమా నష్టమా అనేది నిర్మాతలకు, ఫైబర్‌నెట్‌కి మధ్య కుదిరే ఒప్పందాన్ని బట్టి ఉంటుందని పరిశీలకులు అంటున్నారు.డైరెక్టుగా సినిమాలను ఫైబర్ నెట్ ద్వారా ఇంటింటికీ చేర్చటం వల్ల సినిమా థియేటర్లు, టికెట్ బుకింగ్ వెబ్‌సైట్లు మూతపడతాయనటంలో ఎలాంటి సందేహంలేదు. దీనివల్ల థియేటర్ల యజమానులు నష్టపోతారు. థియేటర్ల ద్వారా ఉపాధి పొందుతున్నవారు రోడ్డున పడే ప్రమాదం ఉంది.కానీ.. టికెట్ల కోసం క్యూలైన్లలో నిలబడి ప్రాణాల మీదికి తెచ్చుకునే ప్రేక్షకుల సంఖ్య మాత్రం సున్నాకు పడిపతోంది. ఆన్‌లైన్ టికెట్ బుకింగ్ ఛార్జీలు జనాలకు మిగులుతాయని విశ్లేషకులు చెబుతున్నారు. ప్రజల వద్దకు సినిమా అనే నిర్ణయం అమల్లోకి వస్తే.. ఆంధ్రప్రదేశ్‌లో విప్లవాత్మక మార్పునకు దారితీస్తుందని చెప్పొచ్చు.

# హరీష్ రావు కు రీసౌండ్ ఇచ్చేలా కౌంటర్లు

ఏలూరు, ఏప్రిల్ 13, ఏపీని ఉద్దేశిస్తూ మంత్రి హరీశ్ రావ్ వ్యాఖ్యలతో పొలిటికల్ హీట్ మొదలైంది. దీనిపై రియాక్ట్ అవుతున్న వైసీపీ నేతలు....తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఏపీ మంత్రి కారుమూరి నాగేశ్వర రావు మాట్లాడుతూ.... ధనిక రాష్ట్రాన్ని మీ చేతిలో పెడితే ఏం చేశారో తెలియదా..? అంటూ ప్రశ్నించారు. ఏపీకి వస్తే ఏం జరుగుతుందో కనిపిస్తుందని చెప్పుకొచ్చారు. హైదరాబాద్‌లో వర్షం వస్తే ఇళ్ల మీద నుంచి నీళ్లు వెళ్తున్నాయంటూ ఎద్దేవా చేశారు. తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు, ఏపీలో అమలవుతున్న సంక్షేమ పథకాలకు తేడా చూడాలంటూ హితవు పలికారు. హరీశ్ రావ్ గారూ.. ముందు మీ రాష్ట్రం(తెలంగాణ) సంగతి చూసుకో అంటూ కామెంట్స్ చేశారు.ఇక మంత్రి హరీశ్ రావ్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి సీదిరి అప్పలరాజు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అసలు బీఆర్ఎస్ అనేదే ప్రాంతీయ ఉన్మాదం మీద పుట్టిన పార్టీ అంటూ మండిపడ్డారు. ఆంధ్ర రాష్ట్ర ప్రయోజనాలకు విరుద్ధంగా టీఆర్ఎస్ ఏర్పాటైందన్నారు. హైదరాబాద్ లోని పెట్టుబడులన్నీ ఆంధ్రావాళ్లవే అని చెప్పారు. ఆ పెట్టుబడులతోనే హైదరాబాద్ అభివృద్ధి చెందిందన్నారు. ఏపీ ప్రయోజనాల విషయంలో ఏ రోజు కూడా బీఆర్ఎస్ ఒప్పుకోలేదని విమర్శించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ అనేది మా హక్కు అని చెప్పారు. బీఆర్ఎస్ పెట్టి స్టీల్ ప్లాంట్ గురించి మాట్లాడితే జాతీయ పార్టీ అయిపోతుందా..? అని ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్ అనేది కుటుంబ పాలన చేయటానికి తెలంగాణ కాదు అంటూ ఘాటుగా మాట్లాడారు. ఏపీకి చెందినవారు తెలంగాణలో ఓట్లు తీసుకోవాలంటూ హరీశ్ రావ్ చేసిన వ్యాఖ్యలతో ఈ వివాదం మొదలైంది. సంగారెడ్డిలో మంగళవారం మేస్త్రీ సంఘం భవన నిర్మాణానికి భూమిపూజ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఏపీని ఉద్దేశిస్తూ కొని వ్యాఖ్యలు చేశారు. అక్కడికి...ఇక్కడికి జమీన్ ఆస్మాన్ ఫరక్ ఉందని చెప్పారు. అందుకే ఏపీలో ఓటు రద్దు చేసుకుని తెలంగాణలో నమోదు చేసుకోవాలని వారికి సూచించారు. దీంతో ఏపీ వైసీపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే దీనిపై ఇవాళ మరోసారి స్పందించారు హరీశ్ రావ్.ఏమన్నానని ఆంధ్రా మంత్రులు ఎగిరెగిరి మాట్లాడుతున్నారని నిలదీశారు. తమ దగ్గర కాళేశ్వరం ప్రాజెక్ట్ ఉందని... 56 లక్షల ఎకరాల సాగు భూమి ఉందని చెప్పారు. రైతు బీమా, రైతు బంధు ఉందంటూ మంత్రి హరీశ్ రావు చెప్పుకొచ్చారు. తమ దగ్గర ఇవన్నీ ఉన్నాయని...మీ దగ్గర ఏమున్నాయంటూ ఏపీ మంత్రులను ఎదురు ప్రశ్నించారు.

# మరో వివాదంలో కాణిపాక ఆలయం




తిరుపతి, ఏప్రిల్ 13,కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి ఆలయంలోని అధికారులు మరోక వివాదంలో చిక్కుకున్నారు. విఘ్నేశ్వరుడి దర్శనానికి వచ్చే భక్తులు మూలవిరాట్ విగ్రహానికి ఫొటో తీసి సోషల్ మీడియాలో పెట్టారు. ఆ వ్యక్తి వైసీపీ నేత అనుచరుడిగా విమర్శలు వినిపిస్తున్నాయి. కాణిపాకం ఆలయం మూలవిరాట్ ఫొటో సోషల్ మీడియాలో దర్శనం ఇవ్వడం కలకలం రేగుతోంది. స్థానికంగా ఇది పెద్ద చర్చనీయాంశంగా మారింది. కాణిపాకం ఆలయం ఏఈఓ, సూపర్డెంట్, టెంపుల్ ఇన్స్పెక్టర్ నిర్లక్ష్యమే దీనికి ప్రధాన కారణం అంటూ భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.సత్యప్రమాణాలకు నిలయంమైన కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి ఆలయం చుట్టూ ఈ మధ్య కాలంలో వివాదాలు అలుముకుంటున్నాయి. దీనిపై ప్రతిపక్షాలు, భక్తులు, హిందూ సంఘాల నేతలు మండిపడుతున్నారు. పాలక పక్ష ఏక పక్ష వైఖరి కారణంగానే వివాదాలు ముసురుకుంటున్నాయన్న ఆరోపణలు గట్టిగానే వినిపిస్తున్నాయి. ఆలయ అధికారులు, పాలక మండలి కుమ్మక్కే ఆలయ ప్రతిష్టను దెబ్బతీస్తున్నారని విమర్శ లేకపోలేదు. అధికార పార్టి నేత ఉడా చైర్మన్ నల్ల బాలవెంకటరెడ్డి యాదవ్ దంపతులు రెండు రోజుల క్రితం వరసిద్ధి వినాయక స్వామిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఈ దంపతులకు ఘనస్వాగతం పలికారు. దర్శన ఏర్పాట్లు చేశారు. ఈ టైంలోనే కొందరు వ్యక్తులు మూలవిరాట్ ఫోటో తీసి సోషల్ మీడియాలో పెట్టారు. నల్ల బాలవెంకటరెడ్డి యాదవ్‌తోపాటుగా వచ్చి తన అనుచరుడు దర్శన సమయంలో గర్భాలయంలోని మూలవిరాట్ పోటోలు తీశారు. ఆ సమయంలో అక్కడ ఉన్న ఆలయ అర్చకులు గానీ, ఆలయ అధికారులు గానీ మూలవిరాట్ ఫోటోలు తీయకూడదని చెప్పడం కానీ అడ్డుకోవడం కానీ చేయలేదు. అంతే ఆ వ్యక్తులు ఈ ఫొటోలను సోషల్ మీడియాలో పోస్టు చేశారు. అవి కాస్తా వైరల్ కావడంతో భక్తులు మండిపడుతున్నారు.. సాధారణంగా ఆలయంలో రాజగోపురం నుంచి అర్ధమండపం వరకు సెక్యూరిటీ సిబ్బంది, ఆలయ సిబ్బంది విధులు నిర్వహిస్తూ ఉంటారు. స్వామి వారి దర్శనానికి వచ్చే ప్రతి భక్తుడిని క్షుణ్ణంగా తనిఖీలు చేస్తారు. ఆలయంలో సీసీ కెమెరాల నిఘా కూడా ఉంటుంది. గర్భాలయంలో ఫోటోలు చిత్రీకరిస్తుంటే చూడని సెక్యూరిటీ సిబ్బంది నిర్లక్ష్య కూడా ఇక్కడ కనిపిస్తుందని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# కోల్డ్ బ్లడెడ్ మర్డర్లు...

విజయవాడ, ఏప్రిల్ 13, పగలు రెక్కీ.. రాత్రిమర్డర్.. కత్తిపోటు పడదు.. నెత్తురు చుక్క కానరాదు.. గాయాలుండవు.. మర్డర్ అనే అనుమానం అసలే రాదు.. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా ఆరు హత్యలు, 20 కి పైగా నేరాలు.. ఐదుగురు ఐదుగురు సభ్యులు.. మొత్తం 22 ఏళ్ళ లోపు వారే.. బంగారం, డబ్బు కోసం జరిగిన ఈ కిరాతక హత్యల్లో ఎట్టకేలకు నిందితులకు జీవిత ఖైదు పడింది.చెడు వ్యసనాలకు బానిసై బంగారం, డబ్బు సంపాదించాలనే వ్యామోహంతో వీరు చేసిన దారుణాలు ఏడాది క్రితం బెజవాడని ఉలిక్కి పడేలా చేసాయి. పోరంకి ప్రాంతానికి చెందిన 22 ఏళ్ళ సుంకర గోపిరాజు, ప్రభుకుమార్‌లు స్నేహితులు ఆటో నడుపుతుంటారు. చెడు వ్యసనాలకు బానిసై కష్టపడకుండా సులువుగా డబ్బు సంపాదించుకోవాలనుకున్న వీరు నేరాలు, హత్యలు, దోపిడిలు చెయ్యటం ప్రారంబించారు. ఎక్కడా ఆధారాలు దొరకకుండా ఎలాంటి అనుమానాలు రాకుండా ఏడాది క్రితం ఒంటరి వృద్ధ మహిళలను అతి కిరాతకంగా హత్య చేసారు. వీరి యాక్షన్ టీమ్‌లో చక్రి, దుర్గారావు, ఫణింద్ర అనే మరో ముగ్గురు కూడా ఉన్నారు. ఒంటరిగా ఉండే వృద్ధ మహిళలే వీరి టార్గెట్. గోపి ఆటోలో కూరగాయలు అమ్ముతూ పగలు రెక్కీ నిర్వహించేవాడు. ఒంటరిగా ఉన్న వృద్ధ మహిళలను గుర్తించి రాత్రికి స్పాట్ పెట్టేవారు. ఈ ఐదుగురు కలిసి రాత్రికి ఫినిష్ చెసేశారు. దండుపాళ్యం గ్యాంగ్ తరహాలో ఏర్పడ్డ ఈ ముఠా తొలినేరం పెనమలూరు లో చేసారు. అప్పటికే ఐదు నేరాలు చేసి, ఆరుగురిని హతమార్చారు. అయినా ఒక్క కేసు బయటకు రాలేదు. అది హత్య అని కూడా ఎవ్వరికీ తెలియలేదు. అదే వీరి స్పెషలిటీ.వంద గొడ్లు తిన్న రాబందు కూడా ఒక్క గాలి వానాకే నేలకూలిందన్నట్లుగా.. ఓ చోరీలో వీరంతా అడ్డంగా దొరికిపోయారు. దాంతో వీరి వ్యవహారం మొత్తం బయటపడింది. గతేడాది పెనమలూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఏటీఎంలో దొంగతనం చేసేందుకు యత్నించిన కేసులో సీసీ ఫుటేజి ద్వారా దర్యాప్తు చేసిన పోలీసులకు ఈ నేరాలు, హత్యలు వెలుగులోకి వచ్చాయి. వీరి వ్యూహాలు, ప్లాన్లను తెలుసుకున్న పోలీసులు కూడా షాక్ కు గురయ్యారు. కరోనా సమయం కావటంతో వృద్ధ మహిళలు చనిపోతే అనుమానం రాదని సాధారణ మరణంగా భావిస్తారని పక్కా ప్లాన్‌తో రెక్కీ నిర్వహించి ఇళ్లకు వెళ్లడం, ముందుగా ఆ ఇంట్లో ఉన్న వారిని దుప్పటితోనో లేక దిండుతోనో అదిమిపట్టి ఊపిరి ఆడకుండా చంపి వారి శరీరంపై ఉన్న బంగారం, ఇంట్లో దొరికిన నగదుతో భాధిత కుటుంబాలకు ఎలాంటి డౌట్ రాకుండా తప్పించుకునే వారు. ఇక చనిపోయిన వారు వయస్సులో పెద్ద వారు కావటంతో బంధువులు సైతం సహజ మరణంగా బావించి అంత్యక్రియలు చేయడంతో ఎలాంటి ఫిర్యాదులు రాలేదు. కానీ ఒక్క చోరీ కేసులో దొరికిపోయి ఆఖరికి కటకటాల పాలయ్యారు. దాంతో అప్పటికే విరు రెక్కీ నిర్వహించి స్కెచ్‌కు సిద్ధంగా ఉన్న కంకిపాడు, ఉయ్యూరు, పెనమలూరు, తెనాలి, మంగళగిరిలో ప్లాన్ ఫెయిల్ అయ్యి, మరిన్ని హత్యలకు బ్రేక్ పడింది.



# కిరణ్ రెడ్డికి అంతేనా...



విజయవాడ, ఏప్రిల్ 13, ఏపీ బీజేపీ బలోపేతానికి?పార్టీ హైకమాండ్ ఎన్ని చర్యలు తీసుకుంటున్నా.. కమలం పార్టీకి వాస్తు సెట్ అవుతున్నట్టు లేదు. ఇతర పార్టీల్లో నుంచి ఏ నాయకుడు వచ్చినా ఎంత పెద్ద లీడర్ వచ్చినా.. లీడర్‌గా ఉంటున్నారే తప్పా?పార్టీని బలోపేతం చేసే దిశగా ఎలాంటి చర్యలు తీలుకోలేకపోతున్నారు. అదే సమయంలో పార్టీలో నేతల నుంచి అంతంత మాత్రమే సహకారం అందుతోందనే భావన వ్యక్తం అవుతోంది. కన్నా లక్ష్మీనారాయణ లాంటి సీనియర్ నేత కూడా పార్టీని వీడి వెళ్లిపోయేలా చేశారని?ఇప్పుడు కిరణ్ కుమార్ రెడ్డికి పార్టీ నేతల నుంచి.. పార్టీ ముఖ్యుల నుంచి సహకారం అందుతుందా..? లేదా..? అనే చర్చ జరుగుతోంది.తమ ఉనికి కోసమైనా.. పార్టీని బలోపేతం చేసే దిశగా ఎవరైనా ముందుకు వస్తే.. వారి మీద ఏదోక బురద జల్లడం ఏపీలోని కొందరు కమలనాధులకు అలవాటైపోయిందని సొంత పార్టీ నేతలు చర్చించుకుంటున్నారు. గతంలో కన్నా లక్ష్మీ నారాయణ పార్టీ బాధ్యతలు చేపట్టిన కొత్తల్లో?కొంత ఊపు తెచ్చే ప్రయత్నం చేశారు. అయితే కాలం గడిచే కొద్దీ?కన్నా లక్ష్మీనారాయణ మీద లేనిపోని ఆరోపణలు గుప్పించారు. పార్టీకి.. కన్నాకు గ్యాప్ పెంచేలా కొందరు నేతలు తెర వెనుక నుంచి ప్రయత్నించారనే వాదన వినిపిస్తోంది.ఇప్పుడు ఏపీలో తనకున్న పరిచయాలను ఉపయోగించుకొని?కిరణ్ కుమార్ రెడ్డి ఏమైనా ప్రయత్నించినా?దాన్ని కచ్చితంగా కొందరు అడ్డుకునే తీరుతారని అంటున్నారట పార్టీలోని నేతలు. ప్రస్తుతం అధికార పార్టీలో అసంతృప్తిగా ఉన్న చాలా మంది నేతలతో?కిరణ్ కుమార్ రెడ్డికి సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. వారిపై కిరణ్ కొంత ఫోకస్ పెడితే వారు పార్టీలో చేరే అవకాశం ఉందంటున్నారు. అయితే కిరణ్ కుమార్ రెడ్డి ప్రయత్నాలకు ఏపీ కమలనాధుల నుంచి సహకారం అంతంత మాత్రంగానే ఉందనే చర్చ జరుగుతోందట. కిరణ్ కుమార్ రెడ్డి ప్రయత్నాలు?కర్ణాటక, తెలంగాణల్లో ఏమైనా ఫలిస్తాయేమో కానీ.. ఏపీలో మాత్రం కిరణ్ నెగ్గుకు రావడం కష్టమనే చర్చ ఏపీ బీజేపీ వర్గాల్లో జరుగుతోందట.ఇప్పటికే సినిమాలు ఓటీటీల ద్వారా కొంత వరకు ప్రజల వద్దకు వచ్చాయి. వెబ్ సిరీస్‌లు, క్రికెట్ మ్యాచ్‌లు సైతం ఓటీటీల ద్వారా ప్రసారమవుతున్నాయి. అవన్నీ కూడా రానున్న రోజుల్లో ఫైబర్ నెట్ బాట పడతాయని ఆశించొచ్చు. ఈ ప్రయోగం గనక ఆంధ్రప్రదేశ్‌లో విజయవంతమైతే ఇతర రాష్ట్రాలు సైతం అనుసరిస్తాయి.

# దళితులపై పెరుగుతున్న దాడులు

విశాఖపట్నం కుల వివక్ష పోరాట సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా విశాఖ నగరంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బిజెపి ఆర్ఎస్ఎస్ పార్టీలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కుల వివక్ష పోరాట సంఘం ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో బిజెపి ఆర్ఎస్ఎస్ అవలంబిస్తున్న కుల వివక్ష ప్రదర్శనను వినూత్నంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ నాయకుడు రాజు మాట్లాడుతూ బిజెపి ఆర్ఎస్ఎస్ పార్టీలు దళితుల పక్షాన ఉన్నట్లు కబుర్లు మాత్రమే చెప్పున్నారు అని, నిజానికి ఎస్సీ ఎస్టీ నిధులు సక్రమంగా అమలు చేయడం లేదని అన్నారు. బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాలలో దళితులపై దాడులు పెరుగుతున్నాయని అన్నారు. వీటిని అరికట్టకపోతే రానున్న రోజుల్లో కుల వివక్ష పోరాట సంఘం తరపున పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయక తప్పదని హెచ్చరించారు.

# వేసవిలో "ఎస్పిఎఫ్" సేవలు అభినందనీయం..

**చలివేంద్రం ప్రారంభించిన పోర్ట్ అధికారి ధర్మశాస్త**

కాకినాడ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఎస్పీఎఫ్ చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని పోర్ట్ అధికారి ధర్మశాస్త పేర్కొన్నారు. కాకినాడ ఎంకరేజ్ పోర్ట్ లో ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక రక్షణ దళ విభాగం (ఎస్పీఎఫ్) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్ర ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పోర్ట్ అధికారి ధర్మశాస్త, ఎస్పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ బి.శ్రీనివాస రావు హాజరై చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పోర్ట్ అధికారి ధర్మశాస్త మాట్లాడుతూ... గత ఆరు సంవత్సరాలుగా ఎంకరేజ్ పోర్ట్ లో ఎస్పీఎఫ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేస్తున్నారని, పోర్ట్ లో పని చేస్తున్న వివిధ సంస్థలు,ట్రేడ్ యూనియన్లు సహకారంతో ఎస్పీఎఫ్ సిబ్బంది చలివేంద్రాన్ని వేసవిలో మూడు నెలల పాటు కొనసాగిస్తారని ప్రజలకు, పోర్ట్ లో పనిచేస్తున్న కార్మికులకు ఎండ వేడిమి కి గురికాకుండా ఉండేందుకు ఈ చలివేంద్రం ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎస్పీఎఫ్ సిఐ జి.శ్రీధర్, ఎస్సై కె. కృష్ణరావు, ఏఎస్ఐ పుల్లయ్య,ఎస్పీఎఫ్ సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది,కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# వరి కోత మిషన్ లో పడి విలవిల్లాడిన తాచుపాము

కోనసీమ మాగాణిలో ఉన్న ఓ భారీ తాచుపాము వరి కోత మిషన్లో పడి తీవ్రంగా గాయపడింది. అది అక్కడ్నుంచి కదల్లేక బాధతో విలవిల్లాడుతుంది. ఈ ఘటన కోనసీమ జిల్లా ఉప్పలగుప్తం మండలం సింగరాయపాలెం గ్రామం లో చోటు చేసుకుంది. వరి కోత కోసి దాదాపు 5 రోజులు అవుతుంది. అది అప్పటి నుంచి ప్రాణాల కోసం పోరాడుతుంది. గాయంతో విలవిల్లాడుతున్న పామును చూసిన స్థానికులు స్నేక్ క్యాచర్ గణేష్ వర్మ, వైద్యుడు రమేష్కు సమాచారం ఇచ్చారు. వారు వచ్చి దానికి ఆపరేషన్ చేశారు. అది కాస్త కోలుకున్న అనంతరం.. సురక్షత ప్రాంతంలో విడిచిపెట్టారు.

# బీఆర్ఎస్ కు ఆంధ్రాలో చోటిస్తారా...

ఒంగోలు, ఏప్రిల్ 13, టీఆర్ఎస్.. బీఆర్ఎస్ పార్టీగా రూపాంతరం చెంది.. ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్దమవుతోంది. అయితే కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ను ఆంధ్ర ప్రజలు ఓన్ చేసుకొంటారా? అన్న సందేహాలు రాజకీయవర్గాల్లో వ్యక్తమౌతున్నాయి.2014లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన జరిగింది. నాటి నుంచి నేటి వరకూ అంటే ఈ ఎనిమిదేళ్ల కాలంలో ఏపీ స్థిరంగా కుదురుకున్న దాఖలు లేవు. ఏపీ ఇంకా సమస్యల సుడిగుండంలో చిక్కకొని అల్లాడిపోతోంది. అలాగే విభజన సమయంలో ప్రజాస్వామ్యంలో దేవాలయం లాంటి పార్లమెంట్ సాక్షిగా ఇచ్చిన హామీలు సైతం గల్లంతు అయ్యాయని వారు గుర్తు చేస్తున్నారు. విభజన బిల్లు.. ఆమోదం పొందే సమయంలో రాష్ట్రానికి ప్రత్యేక హోదా 5, 10, 15 ఏళు అంటూ.. బహిరంగ వేలం జరుగుతోన్న వేళ... నాయకులు గొంతు సవరించుకునేలోగానే బిల్లు పాస్ అయిపోయిందని.. ఆ తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి హోదా లేదు.. ఆంధ్రుల జీవనాడి పోలవరం ప్రాజెక్ట్ పూర్తి కాలేదు. మహాభారతంలో భీముడు.. జరాసంధుడ్ని సునాయాశంగా చీల్చినట్లు.. విభజనతో రాష్ట్రాన్ని చీల్చారు. విభజనతో అన్ని విధాలుగా నష్టపోయినా ఏపీకి ఇంత వరకు న్యాయం జరగలేదు. మరో వైపు విభజన నేపథ్యంలో తెలంగాణ నుంచి ఆంధ్రప్రదేశ్‌కు రావాల్సి ఉమ్మడి ఆస్తుల పంపకం ఈ రోజుకూ తేల లేదు. నదీ జాలాల్లో నీటి వాటా కోసం.. ఈ రెండు రాష్ట్రాల పేచీ నేటికీ జలసౌధ సాక్షిగా కొన.. సాగుతోనే ఉందని వారు వివరిస్తున్నారు. అలాగే ఆంధ్రా, తెలంగాణ ఉద్యోగులు పంచాయతీ ఇంకా నడుస్తూనే ఉంది. ఆంధ్ర ప్రదేశ్‌కు ఇవ్వాల్సిన ప్రత్యేక హోదా అయితేనేమీ.. పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయాలంటూ ఈ గులాబీ దళం ఏనాడు.. కేంద్రంపై ఒత్తిడి తీసుకు వచ్చిన పాపాన పోలేదన్న సంగతి అందరికీ తెలిసిందే. ఇంకా సోదాహరణగా వివరించాలంటే.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తే.. మా తెలంగాణకీ ఇవ్వాలి.. పోలవరంకు జాతీయ హోదా ఇస్తే.. మా కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు జాతీయ హోదా ఇవ్వాలంటూ కేసీఆర్ ఫ్యామిలీ ప్లస్ ఆయన కేబినెట్‌లోని మంత్రులు సైతం పలు సందర్భాల్లో పార్లమెంట్ సాక్షిగా డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇస్తే.. తెలంగాణలో ఉన్న పరిశ్రమలు ముఖ్యంగా హైదరాబాద్ నగర పరిసర ప్రాంతాల్లోని పరిశ్రమలన్నీ మూటా ముల్లు సర్థుకొని ఆంధ్రప్రదేశ్‌కు తరలిపోతాయంటూ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు.. గతంలో ఎన్నిక ప్రచారం వేళ.. చేసిన వ్యాఖ్యల వీడియోలు నేటికి సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. మరోవైపు విశాఖ ఉక్కు పరిశ్రమ.. ప్రైవేటీకరణ దిశగా మోదీ ప్రభుత్వం వేసిన అడుగు పూర్తి కావోస్తున్నాయి. అలాంటి వేళ దీనిని కొనుగోలు చేయడానికి కేసీఆర్ ప్రభుత్వం బిడ్ వేస్తోందనే ఓ టాక్ అయితే అటు మీడియాలో ఇటు సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తున్నాయి. తెలంగాణ ప్రభుత్వంలో ఆంధ్రా ఉద్యోగులు ఒక్కరు కూడా ఉండకూడదంటూ.. హుకూం జారీ చేసిన కారు పార్టీ అధినేత.. నేడు.. ఆంధ్రప్రదేశ్‌కు ఎలా వస్తారని... ఓ వేళ వస్తే.. ఆయన్ని ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఆదరిస్తారా అంటే సందేహమే అని పరిశీలకులు అంటున్నారు.అదీకాక గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 23 జిల్లాలతో నిత్య కల్యాణం పచ్చ తోరణంలాగా నిత్యం కళకళలాడుతూ ఉండేదని... ఇంకా క్లియర్ కట్‌గా చెప్పాలంటే.... దేశంలోని మొత్తం రాష్ట్రాల జాబితాలో... అక్షర క్రమంలోనే కాదు... అభివృద్ధిలోనే కాదు... ఆర్దికాభివృద్ధిలో సైతం ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో ఉండేదని... కానీ రాష్ట్ర విభజన జరిగిన తర్వాత.. అంటే 2014లో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత.. విభజిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ మిగిలి పోయిన తర్వాత.. ఆంధ్రప్రదేశ్ అక్షర క్రమంలో అగ్రస్థానంలోనే ఉన్నా.. అభివృద్ధిలో... ఆర్థికాభివృద్ధిలో మాత్రం అట్టడుగు స్థానానికి సర్రున జారిపోయిందని రాజకీయ విశ్లేషకులు గుర్తు చేస్తున్నారు. అలాంటి పరిస్థితుల్లో... ఉన్న కళను పొగొట్టి.. మళ్లీ పాత కళ తీసుకు వస్తామని పక్క రాష్ట్రం వారు ఎవరో వచ్చి చెబితే.. ఆంధ్రోళ్లు ఆదరిస్తారా? అంటే.. ఏమో... ఎన్నికల వేళ వరకు వేచి చూడాల్సిందేననే ఓ అభిప్రాయం అయితే రాజకీయ విశ్లేషకుల నుంచి వ్యక్తమవుతోంది.

# నాపై దేవినేని విమర్శలు చేయడం హాస్యాస్పదం

**మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు**

మైలవరం, పిల్లికి ఎలుక సాక్ష్యంలా పచ్చపత్రికను అడ్డం పెట్టుకుని నువ్వు ఎన్ని అవాకులు చవాకులు పేలినా నమ్మేవారు ఎవరూ లేరు దేవినేని ఉమామహేశ్వరరావని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు అన్నారు. కొండపల్లి అడవిలో ఏం జరిగిందో ప్రజలందరికీ, ముఖ్యంగా టీడీపీ వాళ్లందరికీ తెలుసు. ఎవరు అక్రమంగా మైనింగ్ చేస్తే వాళ్ళను పట్టుకుంటారు.వెలగలేరు, కొత్తూరు తాడేపల్లి, జక్కంపూడి, షాబాద గ్రామాల్లో అక్రమ మైనింగ్ జరుగుతోందని నేను కలెక్టర్ కు స్వయానా లేఖ రాశాను. నేను లెటర్ పెట్టిన తర్వాత దేవినేని ఉమా అక్కడకు వెళ్లి పరిశీలించి, హడావుడి చేశాడని అయన ఆరోపించారు.నాకు వస్తున్న మంచిపేరు చూసి తట్టుకోలేక పాతకథలే మళ్ళీ చెప్పుకుంటూ మళ్ళీ మీడియా ఎదుట దేవినేని ఉమా తప్పుడు ప్రచారం చేస్తున్నాడు. విజిలెన్స్ అధికారుల నివేదికల ప్రకారం ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. అక్కడ ఎంత పెనాల్టీ వేయాలో విధాన నిర్ణయం ప్రకారం చర్యలు ఉంటాయి. నువ్వెవడివి పదిరెట్లు పెనాల్టీ వేయాలని చెప్పడానికి. నువ్వు చేసిన అక్రమాలకు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ వాళ్ళు 100 కోట్ల రూపాయలు పెనాల్టీ వేశారు. ముందు నువ్వు ఆ సొమ్ము కట్టు. పద్ధతి, సంస్కారంతో మాట్లాడితే నేను అదే రీతిగా తిరిగి సమాధానం చెప్తాను. నీ అతి తెలివితేటలు, పిచ్చి మాటలు, వెకిలి చేష్టలు ఇకనైనా కట్టిపెట్టని అన్నారు.స్టిక్కర్లు అంటిస్తాం..మా ఇష్టం. మా నాయకుడు జగన్మోహన్ రెడ్డి చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ఇంటింటికి చెప్పుకుంటూ తిరుగుతున్నాం. నాలుగు సార్లు శాసనసభ్యుడిగా, ఒక పర్యాయం మంత్రిగా ఉండి, ఏనాడైనా సరే నీకు ఓట్లు వేసిన ప్రజల గుమ్మం నువ్వు తొక్కావా? నీకు దమ్ముంటే, నీకు చేతనైతే మీ పార్టీ మేనిఫెస్టో కూడా ప్రింట్ చేసి, నేరుగా ప్రజల వద్దకు వెళ్లి, మీరు ఇచ్చిన 600 హామీల్లో ఏమైనా అమలు చేసి ఉంటే చెప్పుకోమని సూచించారు.మేము పథకాలు అమలు చేసాం కాబట్టే ధైర్యంగా ప్రజల్లోకి వెళ్తున్నాం. మా నాయకుడి స్టికర్ని మేము అంటించుకుంటున్నాం. మేము ఏ కార్యక్రమం చేసుకుంటే నీకెందుకురా..నాయనా..! నువ్వేమో ఎక్కువ, తక్కువగా మాట్లాడుతుంటావు, మళ్లీ నేను నిన్ను ఏదైనా అంటే నీలుగుతుంటావ్...! నిన్ను ఎప్పుడో జనాభా లెక్కల నుంచి తొలగించేశాము.నేను నిరంతరం ప్రజల్లో ఉంటే దేవినేని ఉమాకు ఈర్ష, ద్వేషం, అసూయ. తనకు ప్రజల్లో వస్తున్న మంచి పేరు చూసి తట్టుకోలేక ఇటువంటి బురదజల్లే కార్యక్రమాలు ఉమా చేస్తుంటాడని మండిపడ్డారు.ఇటువంటి అవకాశ వాదులకు 2019 తరహాలోనే 2024 ఎన్నికల్లో కూడా బుద్ధి చెప్పాలని మైలవరం శాసనసభ్యులు ప్రజలకు పిలుపునిచ్చారు.

# ప్రత్యేక హోదా, విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కంటు స్టిక్కర్లు అంటించాలి

**బిజెపి, వైసిపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలనపై 14 నుండి వామపక్షాల ప్రచారబాట**

కాకినాడ, ఏప్రిల్ 13 దేశ, రాష్ట్రంలో పాలిస్తున్న బిజెపి, వైసిపి ప్రభుత్వ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఈనెల 14 నుండి 30వ తేదీ వరకు ప్రచార భేరి నిర్వహిస్తున్నట్లు గురువారం సుందరయ్య భవన్లో ప్రచార భేరి పోస్టర్లను వామపక్ష పార్టీలైన సిపిఐ, సిపిఎం నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు, సిపిఎం జిల్లాకన్వీనర్ ఎం రాజశేఖర్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యల పరిష్కరించడంలో పూర్తిగా విఫలం చెందాయని, బిజెపి కార్పొరేట్ మతోన్మాదం విధానాలను ప్రజలలో ఎండగట్టాలని దేశాన్ని మొత్తం ఆదాని వారికి అప్పజెప్పడానికి నరేంద్ర మోడీ ప్రయత్నిస్తున్నారన్నారు. ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలు అదానీ గ్రూపు వారికే దారాదత్త చేయడం చూస్తున్నామని, మరోవైపు అధిక ధరలు, సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న బిజెపి ప్రభుత్వం ఒక ఉద్యోగం కూడా ఇవ్వకుండా దేశంలో నిరుద్యోగ సమస్య పెరిగేలా చేసిందన్నారు. ప్రైవేటీకరణ, జీఎస్టీతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఒకవైపున మతోన్మాదం పేరుతో హింసను పెంచుతున్నారన్నారు. మతమార్పిడులు మైనార్టీలపైనా, దళితులపై దాడులు అధికమయ్యాయని మధు, రాజశేఖర్లు తెలిపారు. ఆంధ్ర రాష్ట్రానికి బిజెపి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ద్రోహాన్ని ప్రజలలో ఎండగట్టాలని, పార్లమెంట్ సాక్షిగా ప్రత్యేక హోదా ఇస్తామని విభజన హామీలను అమలు చేస్తామని చెప్పినా ఇంతవరకు అమలు చేయలేదని, విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటీకరణ ఆపాలని, పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయాలని, రాజధాని నిర్మాణం జరగాలని, వెనుకబడిన రాయలసీమ జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పాలిస్తున్న సీఎం జగన్ ప్రజల కష్టనష్టాలను పట్టించుకోకుండా ఇష్టానుసారంగా ధరలు పెంచుకుంటూ పోతూ ఆర్థిక ఇబ్బందులకు పాలు చేస్తున్నారని రాష్ట్రంలో భూ, ఇసుక, లిక్కర్ మాఫియా కొనసాగుతున్నదని,

ఉద్యమాల నిర్వహించడానికి కూడా వీలు లేకుండా జీవో నెంబర్ ఒకటి తీసుకువచ్చి రాష్ట్రంలో ప్రశ్నించే వాడే ఉండకూడదనే విధంగా జగన్ ప్రభుత్వం ప్రయత్నం చేయడం దుర్మార్గమని తెలిపారు. వీటన్నిటిపై ఏప్రిల్ 14 నుంచి 30వ తేదీ వరకు ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మోడీ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేస్తున్న నోరు మెదపలేదని రాజశేఖర్, మధులు చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఐ కాకినాడ జిల్లా కార్యదర్శి కె బోడకొండ, సిపిఎం సీనియర్ నాయకులు దువ్వ శేషుబాబ్జి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోకల ప్రసాద్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు..

# ఏరులై పారుతున్న మద్యం

కాకినాడ ఎన్నికల ముందు మద్యపాన నిషేధం అన్న జగన్ రెడ్డి.. నేడు ప్రతి గ్రామంలో నాసిరకం మద్యం ఏరులై పారిస్తూ మహిళల మాంగల్యాలు మంట గలుపుతున్నారని మాజీ మేయర్, కాకినాడ జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు సుంకర పావని విమర్శించా రు. కాకినాడలో ప్రభుత్వ మద్యం షాపు వద్ద



మద్యపాన నిషేధంపై మాట తప్పిన ప్రభుత్వ వైఖరి పై నిరసిస్తూ మాజీ మేయర్ సుంకర పావని ఆధ్వర్యంలో మహిళలు ఆందోళనకు దిగారు.కాకినాడ సాలిపేట గర్ల్స్ హై స్కూల్ దగ్గర, పెట్రోల్ బంకు ఎదురుగా గల ప్రభుత్వ మద్యం షాపు వద్ద కాకినాడ జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు, మాజీ మేయర్ సుంకర పావని తిరుమల కుమార్ ఆధ్వర్యంలో తెలుగు మహిళలు నిరసన కార్యక్రమం చేపట్టారు. మద్యపాన నిషేదం ఎక్కడంటూ నినాదాలు చేసారు. ఈ సందర్భంగా సుంకర పావని మాట్లాడుతూ కల్తీ బ్రాండ్లు విక్రయించి వేల కోట్లు జగన్ సర్కార్ దండుకుంటుందని విమర్శించారు. జగన్ రెడ్డి ప్రభుత్వం విక్రయించే కల్తీ మద్యం త్రాగి మూడున్నరేళ్లలో వందలాది మంది చనిపోయారని మద్యం షాపుల్లో డిజిటల్ పేమెంట్స్కి అనుమతి ఇవ్వకుండా ప్రభుత్వ ఖజానాకు వెళ్లాల్సిన ఆదాయాన్ని కూడా తాడేపల్లి ప్యాలెస్ కి మళ్లిస్తున్నారని విమర్శించారు. పార్టీ జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి లీలా ప్రశాంతి మాట్లాడుతూ రాష్ట్రంలో గంజాయి. డ్రగ్ మాఫియా చెలరేగిపోతోందని దేశంలో ఎక్కడా గంజాయి, డ్రగ్స్ పట్టుబడ్డా.. అందులో ఏపీ మూలాలు ఉంటున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకులు గుత్తుల సూర్యావతి. పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# కాకినాడ జిల్లా నూతన ఎస్పీగా సతీష్ కుమార్

కాకినాడ కాకినాడ జిల్లా నూతన ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ విధుల్లో చేరారు. కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయన పూర్వపు ఎస్పి ఎం రవీంద్రనాథ్ బాబు నుంచి బాధ్యతలు స్వీకరించారు. 2016 ఐపీఎస్ బ్యాచ్ కి చెందిన సతీష్ కుమార్ తమిళనాడుకు కి చెందిన వాడు. బీటెక్ (బయోటెక్నాలజీ) అభ్యసించిన సతీష్ కుమార్ కు భార్య ధరణ్య, కుమారుడు దేవరుద్రన్ ఉన్నారు. 2002లో తమిళనాడు పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ 2 పరీక్ష రాసి.. ఖజానా శాఖలో ఉద్యోగం పొందారు. 2015 వరకు ఖజానా శాఖలో ఉద్యోగం చేస్తూ సెలవు పెట్టి సివిల్స్ కు సిద్ధమయ్యారు. 2016 సివిల్ సర్వీసులో ఐపీఎస్ కు ఎంపికయ్యారు. గ్రేహౌండ్ అసాల్ట్ కమిషనర్, చింతపల్లి ఏఎస్పీ, నర్సీపట్నం ఓఎస్డి, అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీగా పని చేస్తూ కాకినాడ జిల్లా ఎస్పీగా బదిలీపై వచ్చారు. శాంతి భద్రతలకు తొలి ప్రాధాన్యతని ఆయన మీడియాకు ఇవాళ చెప్పారు. చిన్నా పెద్ద,, పేద గొప్ప తేడా లేకుండా న్యాయం చేయడానికి ప్రాధాన్యత ఇస్తామన్నారు. ఈ ఏడాది ఎన్నికలు వచ్చే అవకాశం ఉన్నందున ఏ రాజకీయ పార్టీ అయినా ఎన్నికల కోడ్ ఉల్లంగిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. గంజాయి రవాణా విషయంలో పూర్వపు ఎస్పి తీసుకున్న చర్యలను పరిగణలోకి తీసుకొని తాను కూడా కఠిన చర్యలు చెప్పడతానని వివరించారు. 82 కాకినాడ జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన ఆయునను జిల్లా పోలీసు అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు..

# నేతన్నలను ఆదుకున్నాం

మదనపల్లె నేతన్న ముఖంలో చిరునవ్వు చూడాలనే ఆశతో ఆర్థిక ఇబ్బందులున్నప్పటికీ కరోనా కష్టకాలంలోనూ మగ్గం ఉన్న ప్రతి చేనేత కుటుంబానికి ఏడాదికి 24వేల ఆర్థిక సాయం అందించి వైఎస్సార్ ప్రభుత్వం అండగా నిలిచిందని ఎమ్మెల్యే నవాజ్ బాషా అన్నారు. నేడు చేనేత, జౌళి మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని చౌడేశ్వరి కళ్యాణ మండపంలో వివేకానంద బ్లాక్ వెల్ చేనేత క్లస్టర్, కోళ్లబైలుకు చెందిన 142 మంది చేనేత కార్మికులకు రెండో విడత నిధుల్లో భాగంగా 32.1480లక్షల రూపాయలు విలువ చేసే పరికరాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నవాజ్ భాషా మాట్లాడుతూ ప్రజాసంకల్ప పాదయాత్రలో భాగంగా ప్రతిపక్షనాయకుడి హోదాలో మదనపల్లె నియోజకవర్గం సీటీఎం వద్ద చేనేత కార్మికులతో జరిగిన ఆత్మీయసమ్మేళనంలో జగన్మోహన్ రెడ్డి సమస్యలను తెలుసుకున్నారన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే చేనేతల సంక్షేమం, అభివృద్ధిపై దృష్టి సారించి దేశంలో ఎక్కడా లేని విధంగా చేనేతలకు పెద్దపీట వేశారన్నారు.

# 14 నుంచి వామపక్షాల ప్రచార భేరి

గూడూరు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేస్తూ ఈనెల 14వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా సిపిఎం మరియు సిపిఐ పార్టీల ఆధ్వర్యంలో ప్రచార బేరి కార్యక్రమం నిర్వహిస్తున్నామని సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మూలం రమేష్ వెల్లడించారు గూడూరు పట్టణంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో సిపిఎం మరియు సిపిఐ ఆధ్వర్యంలో ఈనెల 14వ తేదీ నుండి జరగనున్న ప్రచార బేరి గోడ పత్రికలను విడుదల చేశారు సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మొలం రమేష్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో వైసిపి ప్రజా వ్యతిరేక విధానాల అవలంబిస్తున్నాయని మేము అధికారంలోకి వస్తే ప్రత్యేక హోదా కేంద్రం నుంచి రావాల్సిన రాయితీలు తీసుకువస్తామని చెప్పిన వైసీపీ నాయకులు నేడు ఎందుకు మౌనంగా ఉన్నారు అని ప్రశ్నించారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అసమర్థ పాలన ప్రజలకు వివరిస్తూ ఈనెల 14వ తేదీ నుండి సిపిఎం మరియు సిపిఐ ఆధ్వర్యంలో ప్రచార బేరి నిర్వహిస్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు కాలేష,యాదగిరి, నాగరాజు, శివకుమార్, బివి రమణయ్య, అడపాల ప్రసాద్ ,మనీ,తదితరులు పాల్గొన్నారు

# స్కాముల్లో జగన్ రెడ్డి ఆరితేరిపో యారు

**- మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి**

విశాఖపట్నం స్కాముల్లో జగన్ రెడ్డి ఆరితేరిపోయారని మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి అన్నారు.విశాఖలో మీడియాతో మాట్లాడుతూ ... ఫిల్మ్ అవసరాల కోసం విశాఖలో రామానాయుడు స్టూడియోకి ఎకరా 20 లక్షల చొప్పున 54 ఎకరాలు టీడీపీ హయాంలో ఇచ్చామని,రాజశేఖర రెడ్డి హయాంలో అడ్డుకోవాలని చూసారని,కాని అది జరగలేదని అన్నారు.అయితే జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన దగ్గర్నుంచి రామానాయుడు స్టూడియో స్థలంపై కన్ను పడిందని,ఇపుడు 17 ఎకరాలు జీవీఎంసీ కమిషనర్ కి పవర్ ఆఫ్ అటార్నీ ఇవ్వడం ఆశ్చర్యం కలిగిస్తోందని అన్నారు.స్టూడియో ప్రమోషన్ కిచ్చిన స్థలాన్ని లే అవుట్ ఎలా ఇస్తారని,రెండేళ్లుగా ప్రయత్నించి ఈనెల 10న రిజిస్ట్రేషన్ జరిపించారని చెప్పారు.ఈ వ్యవహారం పై టీడీపీ న్యాయ పోరాటం చేస్తుందని,బెదిరించి విశాఖలో విలువైన స్థలాలు లాక్కుంటారని ఆరోపించారు.

# మహిళపై దాడి కేసు

**యువతి అరెస్టు**

గూడూరు గూడూరు పట్టణంలోని వివేకానంద రోడ్డులో తిరుపతికి చెందిన శోభ అనే మహిళపై గూడూరు రెండో పట్టణానికి చెందిన సాయి దుర్గ అలియాస్ దీపు మత్తులో శోభకు చెందిన కారు అద్దాలు పగలగొట్టింది. అడ్డువచ్చిన శోభ పై బ్లేడుతో దాడి చేయడంతో శోభ తీవ్రంగా గాయపడి గూడూరు ప్రభుత్వ ఆసుపత్రి చికిత్స పొందింది. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు దీపును అరెస్ట్ చేశారు ఈ సందర్భంగా గూడూరు డిఎస్పి సూర్యనారాయణ రెడ్డి ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో డిఎస్పి సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ శోభపై దాడి చేసిన దీపుపై పలు సెక్షన్లతో క్రిమినల్ కేసు నమోదు చేస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో పట్టణ సిఐ హజరత్ బాబు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## దేవనగర్ లో మున్సిపల్ అధికారుల పర్యటన.



నంద్యాల మా ప్రతినిధి (విభారె న్యూస్) నంద్యాల పట్టణంలోని దేవనగర్ యందు గురువారం నాడు మునిసిపల్ చైర్ పర్సన్ శ్రీమతి షేక్ మబున్నీసా , మునిసిపల్ కమిషనర్ రవిచంద్రా రెడ్డి , మునిసిపల్ డీఇ శ్రీనివాస్ రెడ్డి , మునిసిపల్ హెల్త్ ఆఫీసర్ అంకిరెడ్డి. శానిటేషన్ సూపరైజర్ లక్ష్మీనారాయణ , వార్డు కౌన్సిలర్, వార్డు ఇంచార్జీ మరియు సచివాలయ సిబ్బంది, వార్డు వాలంటీర్లతో కలిసి 27 వార్డు యందు పర్యటించి, వార్డులో ఉన్న డ్రైనేజీ సమస్యలు, తాగు నీటి సమస్యల గురించి క్షేత్రస్థాయిలో పరిశీలించి కింద స్థాయి సిబ్బందికి . తక్షణమే తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు .

# ఏపీయూడబ్ల్యూజే నూతన కమిటీ ఏర్పాటు

--- నంద్యాలలో ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు సహకరిస్తాం

--- ఎమ్మెల్యేలు కాటసాని, శిల్పా రవి, ఆర్థర్

నంద్యాల మా ప్రతినిధి (విభారె న్యూస్) నంద్యాల జిల్లా ఏపీయూడబ్ల్యూజే నూతన కమిటీ ఏర్పాటయింది. నంద్యాలలో నూతన కమిటీ ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేస్తే తాము సహకారం అందిస్తామని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి హామీ ఇచ్చారు. నంద్యాలలోని ఆర్కే ఫంక్షన్ హాల్లో బుధవారం ఏపీడబ్ల్యూజే నూతన జిల్లా కమిటీ మహాసభ జరిగింది.మొట్టమొదటి మహాసభ ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ నంద్యాల జిల్లా కన్వీనర్ శ్యాంసుందర్ లాల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందు జనార్ధన్, రాష్ట్ర కార్యదర్శి రామసుబ్బారెడ్డి,నంద్యాల ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి, పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే ఆర్థర్, టిడిపి నాయకులు ఏవి సుబ్బారెడ్డి, టిడిపి మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి, సీనియర్ జర్నలిస్టులు, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర, జిల్లా, పట్టణ నాయకులు, ప్రముఖ న్యాయవాది తాతిరెడ్డి తులసి రెడ్డి, తదితర ప్రముఖులు పాల్గొన్నారు. అలాగే జిల్లా వ్యాప్తంగా ఏపీయూడబ్ల్యూజే జర్నలిస్టులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులు మాట్లాడుతూ సమాజాభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర ప్రముఖమైనదని తెలిపారు. ప్రజలకు,





ప్రభుత్వానికి వారధిగా ఉండే జర్నలిస్టులు నిష్పక్షపాతంగా విధులు నిర్వహిస్తూ పేద ప్రజలకు న్యాయం జరిగే విధంగా తమ వంతు సహకారం అందించడం అభినందనీయమని అన్నారు. పభుత్వం కట్టుబడి ఉన్నప్పటికీ ఆలస్యం అవుతుందని తెలిపారు. జర్నలిస్టులు యూనియన్లు కోరిక మేరకు నంద్యాలలో ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు అలాగే జర్నలిస్టులకు నూతన గృహాలు, అక్రిడిటేషన్లు . తదితర వసతులు కల్పించేందుకు ప్రభుత్వ దృష్టికి తీసుకొని వెళ్లి సహకరిస్తామని తెలిపారు. తదనంతరం ఏపీయూడబ్ల్యూజే జర్నలిస్టు నాయకులు ముఖ్య అతిథులను దృశ్యాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులతో పాటు కర్నూలు జిల్లా యూనియన్ అధ్యక్షులు నాగరాజు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసగౌడ్, విశాలాంధ్ర బ్రాంచ్ మేనేజర్ నాగరాజు, కొండప్ప, కృష్ణారెడ్డిలతో పాటు స్థానిక నంద్యాల సీనియర్ నాయకులు, పాత్రికేయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జిల్లా నూతన కమిటీ. ఏపీయుడబ్లుజె జిల్లా నూతన కమిటీ గౌరవాధ్యక్షులుగా జనార్దన్ రెడ్డి, గౌరవ సలహాదారులుగా కనకరాజు, జిల్లా అధ్యక్షునిగా లక్ష్మీ నరసింహ (మధుబాబు), ప్రధాన కార్యదర్శిగా ఉస్మాన్ బాషా (విశాలాంధ్ర), ఆర్గనైజింగ్ సెక్రటరీగా సాయివర్మ (టీవీ 9), ఉపాధ్యక్షులుగా సాక్షి మద్దిలేటి, ఆత్మకూరు శ్యామ్, బనగానపల్లె రామదాసు, మల్లికార్జున (జ్యోతి), సహాయ కార్యదర్శిగా డోన్ రమణ, నందికొట్కూరు రామాంజనేయులు, నంద్యాల పల్లెవెలుగు జావీద్, కోశాధికారిగా ఆళ్లగడ్డ 10టీవీ మద్దిలేటి, కార్యవర్గసభ్యులుగా బాలు, మహేష్, ఆత్మకూరు రవికుమార్, నందికొట్కూరు పరమేష్, మహానంది (ఆంధ్రజ్యోతి) బాలకృష్ణ, పాణ్యం శ్రీనివాసులు, బేతంచెర్ల నారాయణ, వెలుగోడు రఘురామయ్య, నంద్యాల మహబూబ్ బాషా (సూర్య), కోయిలకుంట్ల శ్రీనివాసులు, శ్రీశైలం విజయ్, కొలిమిగుండ్ల శేఖర్ రెడ్డి, నంద్యాల నాగమణి, ఎలిజబెత్ రాణి, ఆళ్లగడ్డ బ్రహ్మం, బండిఆత్మకూరు ఇస్మాయిల్ లను ఏకగ్రీవంగా నియమించడం జరిగిందని తెలిపారు .

# డిగ్రీ కళాశాలలో నూతన ఆడిటోరియం ప్రారంభం

నంద్యాల మా ప్రతినిధి (విభారె న్యూస్) ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 70లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన ఆడిటోరియంను గురువారం నాడు ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి , ఎంపీ. పోచా బ్రహ్మానందరెడ్డి. ఆదామా సీఈఓ షాహి ఓజ్ ఖాన్ . ప్రారంభించారు. వారు మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో 1967వ సంవత్సరం స్థాపించిన పి ఎస్ సీ . అండ్ కే వి ఎస్ సీ . ప్రభుత్వ డిగ్రీ కళాశాల రాయలసీమ ప్రాంతంలో తలమానికంగా నిలిచిందని . ఈ కళాశాలలో విద్య అభ్యసించిన ఏంతో మంది ఉన్నత స్థానాలను అధిరోహించిన వారు వున్నారని . ఇటువంటి ఘనత కలిగిన కళాశాల అభివృద్ధి లో భాగంగా నేడు అదామా ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ సీఎస్ ఆర్ ఫండ్స్ నుండి 70లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన ఆడిటోరియం ను కళాశాల ప్రిన్సిపల్ డా.శశికళ ఆధ్వర్యంలో ఆ సంస్థ సీ ఈఓ షాహి ఓజ్ ఖాన్ తో కలసి ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి, ఎంపీ పోచా బ్రాహ్మనంద రెడ్డి ఘనంగా ప్రారంభించారు . ఏంతో ఘన చరిత్ర కలిగిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు అవసరమైన ఆడిటోరియం నిర్మాణం చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. కార్పొరేట్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా అదామా ఇండియ ప్రవేట్ లిమిటెడ్ కంపెనీ వారి ఆర్థిక సహకారంతో నిర్మించడం అభినందనీయం అన్నారు. కళాశాలలో చదివిన పూర్వ విద్యార్థులు కళాశాల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఆడిటోరియం నిర్మాణం చేపట్టడం కోసం స్థలం కేటాయించిన దాత కశెట్టి కృష్ణ మూర్తికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నీసా, కమి షనర్ రవిచంద్రా రెడ్డి, డా. కల్లూరి రామలింగా రెడ్డి, డా. రవి కృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ శైలజ రాణి, అధ్యాపక బృందం, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.




# ఐఎంఏ ఆధ్వర్యంలో ఇఫ్తార్

నంద్యాల మా ప్రతినిధి (విభారె న్యూస్) రంజాన్ పవిత్ర మాసం పురస్కరించుకుని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నంద్యాల శాఖ ఆధ్వర్యంలో ఇఫ్తార్ ఏర్పాటు చేశారు. స్థానిక హైదర్ హాస్పిటల్లో ముందుగా రోజా ఉపవాస విరమణ ప్రార్థనల అనంతరం మగ్ రిబ్ నమాజ్ నిర్వహించి తదుపరి ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ జఫరుల్లా, డాక్టర్ షబ్నం దంపతుల నిర్వహణలో వైద్య బృందం బాబన్, అహ్మద్ హుస్సేన్, మహమ్మద్ రఫీ,జహంగీర్ బాషా, మహబూబ్ బాషా, హాషం, మహమ్మద్, సోహెల్ ఖలీల్, అరిఫా భాను, షర్మిల, చరిస్మా, జాస్మిన్, ఫాతిమా, సలిమున్నీసా, షబ్బీర్, రుహల్లా, షాఆలం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో నంద్యాల పట్టణంలోని వైద్యులు కుటుంబాలతో సహా అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ రవికృష్ణ, డాక్టర్ జఫరుల్లా మాట్లాడుతూ ప్రజలందరూ భిన్నత్వంలో ఏకత్వం పై ప్రగాఢ విశ్వాసంతో వివిధ మతాలకు చెందిన వారు సహృద్భావ వాతావరణంలో జీవిస్తూ సమాజ శ్రేయస్సు కోసం నిలవాలని కోరారు.



నంద్యాల వైద్యులలో వివిధ మతాలకు చెందిన వారు స్నేహపూర్వకంగా ఉంటూ ఐకమత్యంగా అన్ని మతాల పండుగలను కలిసి నిర్వహించడం ఆనవాయితీగా చేస్తున్నామని, తద్వారా సమాజానికి ఒక చక్కటి సందేశం ఇవ్వాలన్నదే తమ ఆశయమని అన్నారు. రంజాన్ పవిత్రమాసంలో ముస్లింలు కఠోర ఉపవాస దీక్షతో నమాజ్ ప్రార్థనలు చేస్తూ, జకాత్ ద్వారా పేదలకు సహాయ సహకారాలు అందిస్తున్నారని, ముస్లిం సోదర సోదరీమణులకు నంద్యాల వైద్యుల తరపున శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు సహదేవుడు, మధుసూదనరావు, మధుసూదన రెడ్డి, విజయభాస్కర రెడ్డి, అనిల్ కుమార్, చంద్రశేఖర్, పనిల్ కుమార్, వినోద్ ,హరినాథ్ రెడ్డి, వసుధ నాగమణి, నర్మదా, మాధవి అరుణకుమారి తదితరులు పాల్గొన్నారు.

# చేతిలో పది సినిమాలు.. హీరోయిన్ ధమాకా మామూలుగా లేదుగా!



రాఘవేంద్ర రావు నిర్మాణంలో ఈమధ్య వచ్చిన పెళ్లి సందడి సినిమా తో హీరోయిన్ గా పరిచయం అయిన ముద్దుగుమ్మ శ్రీలీల. మొదటి సినిమా తోనే ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. రాఘవేంద్ర రావు మెచ్చిన హీరోయిన్ గా శ్రీలీల పేరు దక్కించుకుంది. మొదటి సినిమా నిరాశ పర్చినా కూడా అందంతో ఆఫర్లు దక్కించుకుంది. మొదటి సినిమా ఫెయిల్ అయిన నేపథ్యంలో తదుపరి సినిమాల విషయంలో కాస్త ఆచితూచి వ్యవహరించి సినిమాలు ఎంపిక చేసుకున్న శ్రీలీల ధమాకా సినిమా తో భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. ఆ ఒక్క సూపర్ హిట్ తో ఈ ముద్దుగుమ్మ జోరు పది రెట్లు పెరిగింది. ప్రస్తుతం ఈ అమ్మడి చేతిలో ఏకంగా పది సినిమాలు ఉన్నాయి అంటూ ఇండస్ట్రీ వర్గాల ద్వారా సమాచారం అందుతోంది. సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా నటిస్తున్న త్రివిక్రమ్ సినిమా లో శ్రీలీల సెకండ్ హీరోయిన్ గా కనిపించబోతుంది. బాలకృష్ణ కి కూతురు పాత్రలో అనిల్ రావిపూడి దర్శకత్వంలో రూపొందుతున్న సినిమాలో ఈ అమ్మడు నటిస్తోంది. తాజాగా పవన్ కళ్యాణ్ హీరోగా రూపొందుతున్న ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాలో కూడా శ్రీలీల నటిస్తున్నట్లుగా అధికారిక ప్రకటన వచ్చింది. ఇవే కాకుండా వైష్ణవ్ తేజ్ హీరోగా నటిస్తున్న సినిమా లో ఈ అమ్మడు హీరోయిన్ గా ఎంపిక అయింది. నితిన్ 32వ సినిమా కోసం శ్రీలీల ను ఎంపిక చేసినట్లుగా యూనిట్ సభ్యులు చెబుతున్నారు. నవీన్ పొలిశెట్టి హీరోగా రూపొందుతున్న అనగనగా ఒక రాజు సినిమాలో కూడా ఈమె నటిస్తోంది. రామ్ కు జోడీగా బోయపాటి శ్రీను దర్శకత్వంలో ఒక సినిమాను చేస్తోంది. ఇవి కాకుండా మరి కొన్ని సినిమాలకు కూడా ఓకే చెప్పింది. కేవలం తెలుగు లో మాత్రమే కాకుండా ఈ అమ్మడు ఇతర భాషల్లో కూడా శ్రీలీల నటిస్తోంది. ఒకే సారి పది సినిమాలు చేస్తున్న ఘనత ఈ అమ్మడికి మాత్రమే దక్కింది. సాధారణంగా అయితే ఇన్ని సినిమాలను ఒకే సారి మేనేజ్ చేయడం సాధ్యం అయ్యే పని కాదు.. కానీ కాస్త జాగ్రత్తగా పరిచయం చేయడం వల్ల ఈ అమ్మడు ఇన్ని సినిమాలు చేస్తున్నట్లుగా టాక్ వినిపిస్తుంది. వచ్చే ఏడాది ఈ అమ్మడు మరిన్ని సినిమాలు చేసే అవకాశం లేకపోలేదు.




# శాకుంతలం షోలు రద్దు.. షాకింగ్ డిసిషన్

స్టార్ హీరోయిన్ సమంత తాజాగా నటించిన అత్యంత భారీ బడ్జెట్ చిత్రం శాకుంతలం ఏప్రిల్ 14న విడుదల కాబోతున్న విషయం అందరికీ తెలిసిందే. అయితే సామ్ డైరెక్టర్ గుణశేఖర్ చిత్ర యూనిట్ తమ సినిమాకు బజ్ క్రియేట్ చేసేందుకు చాలా కష్టపడుతున్నారు. ఈ క్రమంలోనే హాలీవుడ్ ప్యాట్రన్ ను ఫాలో అవుతూ సినిమా ప్రీమియర్ షోలను వేశారు. సినిమాకు వీలైనంత క్రేజ్ తేవడం కోసం సోమ బుధ గురు వారాల్లో ఇండస్ట్రీ మరియు మీడియా



సర్కిల్స్ కోసం స్పెషల్ ప్రీమియర్స్ ప్లాన్ చేసింది. కారణం ఏంటో తెలియదు కానీ సడెన్ గా చిత్రబృందం దాన్ని క్యాన్సిల్ చేస్తూ... షాకింగ్ నిర్ణయం తీసుకుంది. ఒక్కసారిగా ప్రీమియర్ షోల్ క్యాన్సిల్ అయినట్లు ప్రకటించి అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. ఈ క్రమంలోనే అన్ని ముందస్తు ప్రీమియర్ షోలను రద్దు చేసింది. బుధవారం గురువారం (అంటే ఈరోజు రేపు) ప్రీమియర్ షోలను వేయట్లేదని ప్రకటించింది. అయితే శుక్రవారం రోజుగా నేరుగా సినిమా రిలీజ్ కాబోతుంది. భారీ బడ్జెట్తో రూపొందించబడిన శాకుంతలం అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన కాళిదాసు సంస్కృత నాటకం 'అభిజ్ఞాన శాకుంతలం' ఆధారంగా తెరకెక్కించారు. తెలుగుతో పాటు తమిళం హిందీ మలయాళం మరియు కన్నడ భాషల్లో ఈ సినిమా విడుదల చేయడానికి సిద్ధంగా ఉంది. త్రీడీలో కూడా విడుదల కానున్న ఈ చిత్రాన్ని దిల్ రాజు సమర్పణలో శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై గుణ టీమ్ వర్క్స్ కలిసి నీలిమ గుణ నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో దేవ్ మోహన్ రాజు దుష్యంత్ పాత్రను పోషించగా.. అదితి బాలన్ అల్లు అర్హ వర్షిణి సౌందరరాజన్ కబీర్ సింగ్ దుహా ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. అలాగే ఈ సినిమాలో నట ప్రపూర్ణ డాక్టర్ మంచు మోహన్ బాబు కూడా నటిస్తున్నారు. ఈ చిత్రానికి మణిశర్మ సంగీతం అందించగా.. సాయి మాధవ్ బుర్రా రచనా సహకారం అందించారు. అయితే ఈ సినిమాలో సామ్ ను శకుంతలగా చూపించేందుకు గుణ శేఖర్ ఎంతగానో కష్టపడ్డారు.

# మొన్న నోర్జే, నిన్న సందీప్ శర్మ..!



ఐపీఎల్-2023 సీజన్లో గత నాలుగు రోజులుగా రసవత్తరమైన మ్యాచ్లు జరుగుతున్నాయి. క్రికెట్ అభిమానులు ఈ నాలుగు మ్యాచ్లు చూడకపోయి ఉంటే అది పెద్ద నేరమని సోషల్మీడియాలో మీమ్స్ ట్రోల్ అవుతున్నాయి. ఆ స్థాయి ఈ మ్యాచ్లు ఫ్యాన్స్కు కావాల్సిన అసలుసిసలు టీ20 మజాను అందించాయి. నరాలు తెగే ఉత్కంఠ నడుమ చివరి బంతి వరకు సాగిన ఈ నాలుగు మ్యాచ్ల్లో మొదటి రెండు మ్యాచ్ల్లో బ్యాటర్లు తమ విధ్వంసకర ఇన్నింగ్స్లతో పైచేయి సాధిస్తే.. చివరి రెండు మ్యాచ్ల్లో బౌలర్లు తమ కట్టుదిట్టమైన బౌలింగ్తో అభిమానుల మనసులు గెలుచుకున్నారు. గుజరాత్తో జరిగిన మ్యాచ్లో కేకేఆర్ బ్యాటర్ రింకూ సింగ్ ఆఖరి 5 బంతుల్లో 5 సిక్సర్లు కొట్టి తన జట్టుకు సంచలన విజయాన్నందించగా.. ఆర్సీబీతో జరిగిన మ్యాచ్లో స్టోయినిస్, పూరన్ విధ్వంసకర ఇన్నింగ్స్ల సాయంతో లక్నో చివరి బంతికి విజేతగా నిలిచింది. ఆ తర్వాత డీసీతో జరిగిన మ్యాచ్లో చివరి ఓవర్లో ముంబై గెలుపుకు కేవలం 5 పరుగులు మాత్రమే అవసరం కాగా.. నోర్జే అత్యంత పిసినారిగా మారి, మ్యాచ్ను ఆఖరి బంతి వరకు తీసుకొచ్చాడు. ముంబై గెలుపును అడ్డుకునేందుకు నోర్జే చివరి నిమిషం? వరకు పోరాడినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. నోర్జే పోరాటం వృధా అయిన ఫ్యాన్స్కు అతని బౌలింగ్ పట్ల గౌరవం పెరిగింది. దాదాపుగా ఇలాంటి పోరాటమే నిన్న (ఏప్రిల్ 12) సీఎస్కేతో జరిగిన మ్యాచ్లో రాజస్థాన్ బౌలర్ సందీప్ శర్మ కూడా చేశాడు. క్రితం మ్యాచ్లో నోర్జే లాగా సందీప్ తక్కువ స్కోర్ను కాకుండా ఓ మోస్తరు స్కోర్ను ఆఖరి ఓవర్లో డిఫెండ్ చేసుకుని తన జట్టుకు అపురూప విజయాన్ని అందించాడు. 176 పరుగుల లక్ష్య ఛేదనలో సీఎస్కే ఆఖరి ఓవర్లో 21 పరుగులు చేయాల్సి రాగా.. సందీప్ తొలి రెండు బంతులను వైడ్లుగా, ఆతర్వాత వరుసగా 2 సిక్సర్లు సమర్పించకుని రాజస్థాన్ ఓటమికి కారకుడయ్యేలా కనిపించాడు. అయితే ఈ బ్రిలియంట్ బౌలర్ చివరి 3 బంతులు అద్భుతంగా బౌల్ చేసి క్రీజ్లో ఉన్న అరివీర భయంకరులైన ధోని, జడేజాలను కట్టడి చేసి (3 బంతుల్లో 3 సింగల్స్), తన జట్టును గెలిపించుకున్నాడు. సందీప్ లాగే దీనికి ముందు మ్యాచ్లో నోర్జే కూడా హార్&ధ హిట్టర్లు టిమ్ డేవిడ్, కెమరూన్ గ్రీన్లను చివరి బంతి వరకు కట్టడి చేశాడు. అయితే చివరి బంతికి డేవిడ్ 2 పరుగులు సాధించడంతో ముంబై విజయం సాధించింది. మొత్తంగా చూస్తే ప్రస్తుత సీజన్లో గత 4 మ్యాచ్ల్లో రెండింటిలో బ్యాటర్ల హవా, ఆఖరి 2 మ్యాచ్ల్లో బౌలర్ల డామినేషన్ నడిచింది.

**మా జట్టు బ్యాటింగ్ ప్రారంభం నుంచే ప్యాడ్లతో సిద్ధంగా ఉంటా: అశ్విన్**

ఐపీఎల్ 16వ సీజన్లో రాజస్థాన్ రాయల్స్ అదరగొట్టేస్తోంది. ఆడిన నాలుగు మ్యాచుల్లో మూడు విజయాలతో పాయింట్ల పట్టికలో రాజస్థాన్ (6) అగ్రస్థానానికి చేరింది. తాజాగా చెపాక్ వేదికగా జరిగిన మ్యాచ్లో చెన్నై సూపర్ కింగ్స్ను 3 పరుగుల తేడాతో చిత్తు చేసింది. తొలుత బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ 175/8 స్కోరు సాధించింది. గత మ్యాచ్లో ఓపెనర్గా వచ్చిన రవిచంద్రన్ అశ్విన్ .. ఈసారి మాత్రం ఐదో స్థానంలో బ్యాటింగ్కు రావడంపై క్రికెట్ విశ్లేషకులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. సాధారణంగా లోయర్ ఆర్డర్లో వచ్చే అశ్విన్.. చెపాక్ తన సొంత మైదానం కాబట్టే ఆర్డర్లో కాస్త ముందుకు వచ్చాడనే విమర్శలు వచ్చాయి.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2, OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL - 518 001. ANDHRA PRADESH.**
**PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY, 7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**